# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 28 ❖ Issue - 10 ❖ August 2021



# We congratulate

# TANA

## on it's
## Successful completion of
## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.





ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


Volume-28 Issue-10
August 2021



*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editors*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com



The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com


*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం:
75 యేళ్ల స్వతంత్ర
భారతావనిలో
ఒలింపిక్ విజేతలు




డాలస్‌లో విద్యార్థులకు
స్కూలు బ్యాగుల విరాళం
14




Basket Ball Event
in RTP Appalachian
16



TANA Summer
Camps for Kids
18




TANA Story Time
Summer Camp
20



Sankeertana
Music Class
22



ఒలింపిక్స్ పతక
విజేతలకు శుభాకాంక్షలు
24

## ఇంకా...

Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
TANA Foundation Chairman's Message... 13
**తానా నవలల పోటీ-2021**
ఫలితాల ప్రకటన ... 27

కథ - అనామిక
వేణు నక్షత్రం ... 28

వంశీ పొలమారిన జ్ఞాపకాలు
బాపుగారి చిట్టచివరి బొమ్మ ... **34**

కొసరి పాటల కొసరాజు
చంద్రహాస్ ... **42**

చింత తీరింది చిన్న సినిమాలకే
- శ్రీ అట్లూరి & జలపతి ... 50

By Dream-Wallpaper.com

## సంపాదకీయం



తానాపత్రిక పాఠకులకి, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

75 ఏళ్ల స్వేచ్ఛా వాయువుల సుదీర్ఘ ప్రయాణం ఈ స్వాతంత్ర్య దినోత్సవం. ఇన్నేళ్లుగా ఎంతో ప్రగతి సాధించాం. సాధించాల్సినదీ ఇంకా చాలా వుంది.

జపాన్ ఒలింపిక్స్‌లో ఈసారి మనకి చాలా పతకాలే దక్కాయి. అందరికీ పేరుపేరునా అభినందనలు. ముఖ్యంగా మహిళలు ఈసారి పతకాలు సాధించడం మరింత గర్వకారణం. పిల్లలకి చదువొక్కటే కాదు; క్రీడలు కూడా ముఖ్యం. అవకాశాలున్నప్పుడే అద్భుతాలు సృష్టించగలం.

విజేతలకి అభినందనలూ, సన్మాన సభలూ చేసేసి, పనైపోయినట్లు చేతులు దులిపేసుకోకుండా ప్రభుత్వాలు క్రీడల అవసరం గుర్తించి తగు సదుపాయాలు ఏర్పరచాలి. అప్పుడే మరిన్ని విజయాలు వరిస్తాయి.

ప్రైవేటు పాఠశాలల్లో కూడా తప్పనిసరిగా క్రీడలని ప్రోత్సహించాల్సిన అవసరం వుంది. విద్య విజ్ఞానాన్నిస్తే, ఆటలు ఆరోగ్యాన్ని అందిస్తాయి.

ఈసారి తానా నవల పోటీలో- మున్నీటి గీతలు, అర్ధనారి నవలలకి బహుమతులు లభించాయి. విజేతలు- శ్రీ చింతకింది శ్రీనివాసరావు, శ్రీ బండి నారాయణస్వామిలకి అభినందనలు.

అభినందనలతో...

**సాయి బ్రహ్మానందం**

# President's Message



**ANJAIAH CHOWDARY LAVU**
***President - 2021-23***

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ అందరికీ అభినందనలు!

ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ 75వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

ఏ దేశమేగినా భారతీయులమే మనం
జగతిమెచ్చిన ప్రజాస్వామ్యమే కదా మన బలం
ఎందరో దేశభక్తుల త్యాగమే ఈ ఫలం
ఏమిచ్చి తీర్చగలం మాతృభూమికీ రుణం

ప్రపంచంలోనే అత్యంత ఘనమైన ప్రజాస్వామ్యదేశం- భారతదేశం. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మనకందించిన వారి త్యాగాలను మనం మరచిపోకూడదు.

ఎందరో తమ జీవితాలను, కుటుంబాలను పణంగా పెట్టి, దేశశ్రేయస్సే పరమావధిగా బ్రిటీషువారిని ధైర్యంగా ఎదుర్కొని, భరతమాత దాస్యశృంఖలాలను ఛేదించి, స్వాతంత్ర్యం తీసుకొచ్చారు. వీరి త్యాగాలను మనం మరువరాదు. నాడు ఎందరో త్యాగధనులు వదిలిన తుదిశ్వాసలే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛావాయువులు.

ఎన్నో వేల మైళ్లు దాటి అమెరికా వంటి దేశాలకు వచ్చిన భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు సాధిస్తున్న అభివృద్ధి అభినందనీయం.

దేశం కాని దేశంలో తెలుగువారి గొప్పదనాన్ని చాటుతూ వారికి తోడ్పాటునందిస్తూ మన్నన పొందుతున్న ప్రతిష్ఠాత్మకమైన తానా సంస్థకు అధ్యక్షుడిగా ఉండటం నాకు అత్యంత గౌరవంగా భావిస్తున్నాను.

ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా భారతీయులందరూ ఒకరికి ఒకరు సహాయ పడుతూ మరింత ప్రగతిని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

జూలై 10, 2021న నేను తానా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించాను. అది నా జీవితంలో మరపురాని సుదినం.

నాటి నుండి ఎన్నో వినూత్నమైన ఆలోచనలతో, అందరినీ భాగస్వాములను చేసే విధంగా ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్నాము.

ఈసందర్భంగా తానా కార్యవర్గ సభ్యుల కృషికి అభినందనలు తెలియజేస్తున్నాను.

గత కొద్దిరోజుల్లోనే ఎన్నో విశిష్టమైన కార్యక్రమాలను చేపట్టాము.

పిల్లలకి పాఠశాల క్యాంపు మొదలుకొని చదరంగ పోటీలు, ఆర్ట్ వర్క్‌షాప్ మొదలైన ఎన్నో మంచి కార్యక్రమాలు చేబట్టాము. యువతకి పైథాన్ ప్రోగ్రామింగ్ వంటివి కూడా వున్నాయి.

తానా ప్రపంచ సాహిత్య వేదిక తరపున 'పాట-పద్యం-పేరడి-ప్రశ్న' వంటి సాహిత్య కార్యక్రమాలకి స్వీకారం చుట్టాము.

పిల్లలకి, యువతకి, మహిళలకీ, ఇలా అన్ని వర్గాల వారికీ దాదాపు ఇరవైకి పైగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

రాబోయే రెండు సంవత్సరాల్లో తెలుగువారి అభివృద్ధికి, ముఖ్యంగా పిల్లలకీ, యువతకీ అవసరమైన, విజ్ఞాన, వైజ్ఞానిక, సాంస్కృతిక, క్రీడలకి సంబంధించిన కార్యక్రమాలను చేపట్టి మీ అందరి మన్ననలూ పొందుతానన్న విశ్వాసం నాకుంది.

అందరికీ మరోసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ,

మీ

**అంజయ్య చౌదరి లావు**

## TANA PROGRAMS

1. Mandala Art Workshop
2. Kids Chess Camp
3. Creative Art Camp
4. Paatasala Summer CCamp
5. Little Chef's Baking Camp
6. Once Upon a Time Story Time and Drawing
7. Python Programming Camp for Youth
8. Tollywood Dance Masti Camp
9. Fastest Human Calculator Show
10. తానా ప్రపంచ సాహిత్య వేదిక తెలుగుతనం తెలుగుధనం పాట-పద్యం-పేరడి-ప్రశ్న
11. Android Application Development Camp
12. TANA 3on3 Basketball Tournament for kids in high school - Raleigh (NC)
13. Experience Math with World's Fastest Human Calculator
14. Summer Math Enrichment Camp
15. Cricket Night Carnival
16. Dr. Navaneetha Krishna Gorrepati TANA Back Pack Program - Dallas, DFW
17. TANA Independence Day Women Sports
18. Bharath Swathantra Ammruthostavam
19. STEM Missions
20. TANA CURIE Math and Science Bowl Competitions for kids
21. Helped in Numerous TEAM Square Incidents and Standing by the needy families as always

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*




**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023


**Dr. Hanumaiah Bandla**
*Chairman*


**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*


**Lakshmi Devineni**
*Treasurer*


**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*


**Srinivas Lavu**
*Director*


**Dr. Chowdary Jampala**
*Director*


**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*


**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*


**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*


**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*


**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*


**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*


**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:____________________________ Phone:________________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ________________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________


Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***



## వెంకటరమణ యార్లగడ్డ

**ఛైర్మన్, తానా ఫౌండేషన్**

తానా సోదర సోదరీమణులందరికి నమస్సుమాంజలి.

నా యందు నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్న నా సహచర ట్రస్టీలందరికి నమస్కారం.

నాతో పాటు ఎన్నికైన కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లిగారికి, కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు గారికి, జాయింట్ కోశాధికారి విశ్వనాథ్ నయనపాటిగారికి అభినందనలు.

తానా ఫౌండేషన్ తానా సంస్థ వెన్నెముకలా ఉండి వారధి (అనాధ పిల్లల సంరక్షణ), చేయూత (స్కాలర్‌షిప్స్), ఆదరణ (వికలాంగుల కోసం), తోడ్పాటు (లాప్‌టాప్స్), కంటి చికిత్సలు, కాన్సర్ క్యాంప్స్, స్టెమ్ ( పాఠశాల సామగ్రి) లాంటి అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్న విషయం అందరికి తెలిసినదే. అదే బాటలో మరిన్ని నూతన కార్యక్రమాలను పొందుపరచి సంస్థను మరింత బలోపేతం చెయ్యడానికి కృషిచేస్తూ మీ నమ్మకాన్ని నిలబెట్టడానికికి కట్టుబడి ఉన్నాము అని తెలియజేసుకొంటున్నాము.

ఫౌండేషన్ కార్యక్రమాలు అన్నిటికి అండగా నిలబడుతున్న దాతలకు కృతజ్ఞతాపూర్వక నమస్కారములు.

మీ ఆదరణ సంస్థకు కొండంత అండ.

మీ ఆదరణ అభిమానం - కొనసాగిస్తూ మాకు మరింత అండగా నిలవాలని కోరుకొంటూ...

వెంకటరమణ యార్లగడ్డ




# డాలస్‌లో విద్యార్థులకు తానా స్కూలు బ్యాగుల విరాళం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) డల్లాస్ ఫోర్టువర్త్ మెట్రో ఏరియా విభాగం ఆధ్వర్యంలో Hurst-Euless-Bedford Independent స్కూల్‌లోని పేద విద్యార్థులకు స్కూలు బ్యాగులు అందజేశారు. తానా మాజీ అధ్యక్షుడు డాక్టరు నవనీతకృష్ణ గొర్రెపాటి




స్మృత్యర్థం జరిగిన ఈ కార్యక్రమానికి స్కూల్ పర్యవేక్షకుడు స్టీవ్ చాప్‌మాన్, తానా మాజీ అధ్యక్షులు ప్రసాద్ తోటకూర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

డల్లాస్ ఫోర్టువర్త్ మెట్రో ఏరియా విభాగం రీజనల్ కోఆర్డినేటర్ సతీష్ కొమ్మన పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్ మురళి వెన్నం, తానా ఎగ్జిక్యూటివ్ కమిటీ కౌన్సిలర్ ఎట్ లార్జ్ లోకేష్ నాయుడు, ఫౌండేషన్ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపు, మాజీ ఫౌండేషన్ ట్రస్టీ అనిల్ వీరపనేని, మాజీ రీజినల్ కోఆర్డినేటర్ సాంబ దొడ్డా, కమిటీ సభ్యులు లెనిన్ తాళ్లూరి, రాజా నల్లూరి తదితరులు సహకరించారు. ఈ కార్యక్రమానికి తానా డల్లాస్ ఫోర్టువర్త్ మెట్రో ఏరియా విభాగం నాయకులు ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ పర్యవేక్షకుడు స్టీవ్ చాప్‌మాన్ మాట్లాడుతూ తానా అందించిన ఈ బ్యాగుల ద్వారా వందమంది పేద విద్యార్థులు సంవ







త్సరం ప్రారంభం నుంచి ఉత్సాహంగా హాజరవుతారని ఇంత చక్కటి కార్యక్రమానికి రూపకల్పన చేసిన మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు డాక్టర్ నవనీత కృష్ణ గొర్రెపాటికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.

డల్లాస్ ఫోర్టువర్త్ మెట్రో ఏరియా విభాగం నాయకుల సహకారంతో ఇలాంటి మరిన్ని కార్యక్రమాల నిర్వహిస్తామని, తెలుగు ప్రజలకు ఈ అవసరం వచ్చినా ముందుండి సహకరిస్తామని రీజినల్ కోఆర్డినేటర్ సతీష్ కొమ్మన తెలిపారు.

# TANA 3ON3 BASKETBALL TOURNAMENT IN RALEIGH, NC

## HISTORY IN MAKING, TRADITION IS BUILDING!!

We have successfully conducted our first TANA 3on3 Basketball Tournament in Raleigh, NC (TANA Appalachian Region). Our local high school kids have created a great competitive atmosphere and successfully completed the tournament.

In this tournament we have witnessed many positive issues, where we have seen kids help each other out when a player gets hurt. We have seen arguments which were resolved by a quick shake hand right away, which shows the positive sportsmanship and maturity in our NexGen. These are times where we will see our NexGen positive vibes and maturity!

Around 40 high school kids have participated in our TANA 3on3 Basketball Tournament as teams on a short notice. Players have registered as teams to participate in our tournament. We have also implemented a basketball tournament bracket where every team had a fair and square chances to advance in rounds.

I would like to thank our esteemed president Anjaiah Chowdary Lavu for inspiring and encouraging us to implement new ideas and programs for our NexGen.

First Place and second place teams were awarded with Trophies and cash awards by TANA Raleigh sponsors and consolation cash awards for remaining all teams by TANA Charlotte Leadership.

A huge thanks to Purusothama Chowdary Gude, Srinivas Chand Gorrepati, Nagamalleswara Panchumarthi and Sridhar Goranti for joining the event and appreciating the players!

A special thanks to Rajesh Yarlagadda and Samhith Kakarla for being very instrumental in organizing this tournament. I would like to congratulate and appreciate our entire TANA Appalachian Region and our Local TANA Raleigh Leaders.

Congratulations to the winners and the participants!













ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
3ON3
BASKETBALL TOURNAMENT
DATE:
July 30th, 2021
Time:
4:30PM
LOCATION:
Mills School Park
Basketball Court,
425 Mills Park Dr,
Cary, NC 27519
Age Group
9th Grade to 12th Grade
1st PLACE $300
2nd PLACE $150
PRIZE MONEY
Registration Link: https://forms.gle/ALGGPtriLixcL42Q6
ANJAIAH CHOWDARY LAVU, President
SHASHANK YARLAGADDA
TANA Sports Coordinator, 601-345-0543
SRIDHAR GORANTI
919 - 995 - 5330
NAGAMALLESWARA PANCHUMARTHI
(Regional Coordinator)
PURUSOTHAMA CHOWDARY GUDE
(TANA Foundation Trustee)
SRINIVAS CHAND GORREPATI
(TANA Foundation Turstee)
Special Thanks to Raleigh TANA Team, Applachian TANA Team & Sponsors
#TANANexGen




# TANA Summer Camps for Kids' INAUGURATION

We have successfully started different TANA Summer Camps under new TANA Leadership with more than 3200 total registrations in all camps. As part of TANA 2021 Summer camps for kids, we have started Mandala Art Camp, Chess for Kids Camp, Creative Art camp, Once upon a Time Storytelling and draw pictures, Little Chefs Baking, Python Programming Camp, Android Application Development Camp, Tollywood Dance Masti Camp, World's Fastest Calculator Neelakantha Bhanu experiential Math camp, and the last but not least 12 streams of Math Enrichment Camp for middle and high school kids. We have received lot of positive response, feedback and appreciation from kids and parents for doing these useful summer camps for community.

Each camp was inaugurated by different people from TANA Leadership with special message to kids in those camps. TANA President Mr. Anjaiah Chowdary Lavu inaugurated Mandala Art Camp, Creative Art Summer Camp and Chess Camps with a key note saying TANA is connecting to next generation kids here in US by providing these summer camps to sharpen their skills and imagination to take it to next level.

Mandala Art Camp was started by teaching kids how to draw Lord Ganesha with Mandala Art. It was very nice to see those small kids learn and draw Ganesha art and they had very fun filled session by Sindhu Surapaneni. Mandala Art encourages children generate circular harmony, enhance concentration, help develop coordination and psychomotor skills and increase their self-esteem.



We have successfully started first session of "TANA Creative Art Summer Camp" by teaching kids how to draw Indian Bride with Madhubani Art on Canvas. Kids draw Indian Bride with Madhubani Art on Canvas using their imaginary skills and each one is a unique piece.



# Vadilal

Ice creams

## రుచికరమైన అనుభూతి

...

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk


NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.

# TANA 'Once Upon A Time' Story Time Summer Camp 2021 for ages 5-10

Miss listening to mythological & moral stories told by grandma! When we tell or listen to stories, they help us to believe our lives are meaningful. As you all know stories shape us to what we are today. Lot of kids joined for TANA 'Once Upon a time Storytime' inaugurated by TANA President Mr. Anjaiah Chowdary Lavu. In these sessions you not only listen to moral stories from international storyteller Sindhu Surapaneni, but also learn to draw the characters from the story.

As time changed our way of life and certain new skills like persistence, motivation & concentration are absolutely needed to be successful in the future. TANA's creative summer camps provide this opportunity for kids to work on and improve on these three skills and their creative ability. TANA








initiated "Once upon a time" Story Time Summer Camp for kids ages 5 to 10 in collaboration with Sindhu Surapaneni from Imaginations2creation to show TANA's commitment to serve Telugu Community and combine Sindhu's passion for Story writing, draw pictures for the story, creative arts and teaching. All her sessions were not only fun & interactive but also connected the kids to their Indian culture.

All the kids who attended these 2 weeks 10 sessions camp not only learnt mythological & moral stories but also learnt how to retell a story, how to narrate a story, how to write a story with all the elements, how to draw characters & illustration with shapes and finally how to create a picture book like an actual author. Sindhu is very grateful to President Mr. Anjaiah Chowdary Lavu, Community Services Coordinator Mr. Raja Kasukurthi and Ohio Valley Regional Coordinator Ravi Vadlamudi for giving her this opportunity for doing these summer camps.

Art library of "Once upon a time" Storytime Summer Camp.








In these camps, kids learned different aspects of Indian culture along with how to write a story on their own and draw pictures for the story. She started the camp by teaching important aspects of narrating and writing a story on their own. In the later Sessions kids learned how to write a story with all the story elements, how to draw characters and draw different animals and a pencil sketch. All kids learned how to create a picture book like a professional writer and published their books. Thanks to entire TANA leadership for supporting this and Special thanks to all the Rajesh Yarlagadda and Sowmya Surapaneni who worked hard to make this Art camp a great success.







# Sankeertana Music Classes by Padmasree Dr. Shobha Raju


TANA cultural wing has launched its Sankeertana Music classes by Padmasree Dr. Shobha Raju, renowned Annamayya Pada Kokila. The classes started from 1st August and continue till January 09 of 2022.

The classes are being conduc-ted every Sunday from 11 to 12.30 pm Est.

Lesson plan includes The Mechanics of Music, 10 sankeertanas, Attuning of moral and spiritual values, Energization and Entertainment. The Sankeertana yoga was formally inaugurated by Anjaiah Chowdary Lavu TANA President, Niranjan Sringavarapu Executive Vice President TANA, Sirisha Tunuguntla, Cultural Coordinator and Event Coordinator Madhuri Yeluri coordinated the entire program meticulously.





PRESTIGIOUS GATED COMMUNITY BY

INDU INFRA PROJECTS

# IN KURNOOL, A.P.

NRI VILLAS



## AMENITIES

- Entrance Arch with Gate.
- 24 hours security.
- Solar fencing.
- CC cameras surveillance covering entire site.
- Intercom facility from security gate to all Villas.
- Landscaped streets with avenue plantation.
- Children's park with Tot lot.
- Underground drainage.
- Underground electrical cables with street lighting.
- Walking track with Cobble stone paving.




Club House with Smimming Pool



Childrens Play Area



Well developed Graden



Yoga& Gym Hall

INDU INFRA PROJECTS
Creating Great Places to Live

**INDU INFRA PROJECTS**
H.No. 87/1165. Nagireddy Revenue Colony,
Beside HDFC Bank, Nandyal Road, Kurnool.
Tel: **9393359907, 9949077633, 9848618949**
www.induprojects.net

Member CREDAI

# ఒలింపిక్స్ పతక విజేతలకు శుభాకాంక్షలు!

అంజయ్య చౌదరి లావు






ఏ దేశ మేగినా ఎందు కాలిడినా -
పొగడరా నీ తల్లి భారతిని -
నిలపరా నీ జాతి నిండు గౌరవం!

భారతదేశంలో హర్యానా రాష్ట్రం నుండి ఒక కుర్రాడు తన జావలిన్‌ని ఒలెంపిక్స్ నేల మీదకి గురి పెట్టి విసిరాడు. బదులుగా బంగారు పతకం తిరిగొచ్చింది. భారతమాత ఉప్పొంగిపోయింది. అతని పేరు నీరజ్ చోప్రా!

కోట్లానుకోట్ల భారతీయుల్ని సంబరంలో ముంచెత్తిన సందర్భమిది.

జపాన్‌లో జరుగుతున్న 2020 టోక్యో ఒలింపిక్స్‌లో జావలిన్ త్రోలో బంగారు పతకాన్ని సాధించి కోట్లమంది భారతీయులు గర్వించేలా చేసాడు నీరజ చోప్రా. వందేళ్ల చరిత్రని తిరగరాసాడు. ఒలింపిక్స్ అథ్లెటిక్స్ రంగంలో ఒక భారతీయుడు బంగారు పతకాన్ని సాధించడం ఇదే మొదటిసారి.

ఇల్లు దాటగానే కుటుంబానికీ, ఊరు దాటగానే ప్రాంతానికీ, దేశం దాటగానే దేశానికీ ప్రతీకలుగా మారుతారు ప్రతీ ఒక్కరు. అప్పుడు విజయమైనా, ఓటమైన వ్యక్తిగతం కాదు. అది దేశానిదవుతుంది. దేశప్రజలు సొంతం చేసుకుంటారు.

ఇదే మన ఉనికిని ప్రపంచానికి చాటి చెబుతుంది. ఇటువంటి సందర్భాలే మారుమూల గ్రామంలోనో మరో పదిమందికి స్ఫూర్తినిస్తాయి.

ఈ విజయాల వెనుక అవిరళ కృషి ఉంటుంది. నిరంతర శ్రమ అవసరం. కేవలం ఆటలనే కాదు, ఏ రంగం తీసుకున్నా ఈ విజేతలే దేశానికి స్ఫూర్తి.

ఇదే పరంపరలో మీరాబాయ్ చానూ, రవి కుమార్ దాహియా, పి.వి సింధు, లవ్లీనా, బజ్రంగ్ పూనియా, హాకీ జట్టు పతకాలు సాధించి యావత్తు భారత ప్రజలకి స్ఫూర్తిదాయకంగా నిలిచి, మనందరిదీ ఈ విజయం అనిపించేలా ఇంటింటా సంతోష క్షణాలు నింపారు వీళ్లందరూ. మనమందరమూ గర్వించేలా చేసారు.

వీరందరికీ తానా సంస్థ తరపున తానా అధ్యక్షుడిగా ప్రత్యేక అభినందనలు!

సరిగ్గా నెలక్రితం శిరీష బండ్ల చేసిన అంతరిక్ష యాత్ర ఒక చారిత్రిక సంఘటన. ఆ విజయం భారతీయుల ప్రాతినిధ్యం అన్నిరంగాల్లోనూ వుందని ప్రపంచానికి చాటి చెప్పింది.






ఇండియాలో క్రీడలంటే క్రికెట్ ఒకటే అన్న భావన తుడిచిపెట్టేసి అన్ని రంగాలలోనూ మాకూ ప్రతిభవుందని మరోసారి రుజువు చేసిన విజయాలివి. ఇంతవరకూ భారతదేశానికి ఒక్క హాకీలో మాత్రమే 8 బంగారు పతకాలు వచ్చాయి. ఆ తరువాత 2008లో ఒకేఒక స్వర్ణం అభినవ్ బింద్రాకి షూటింగ్‌లో వచ్చింది.

పన్నెండేళ్ల తరువాత వచ్చిన విజయం ఇది. అప్పటికీ ఇప్పటికీ పరిస్థితులు మారాయి. సాంకేతిక ప్రగతివలన ప్రపంచంలో అందరికీ, ముఖ్యంగా భారతదేశంలో ప్రతీ కుగ్రామానికీ సమాచార సౌకర్యం లభించింది. ఇవన్నీ యువతరానికి సూర్తి కలిగించి మరిన్ని విజయాలు అందజేస్తుందని నా నమ్మకం.

రెండేళ్లకోసారి జరిపే తానా కన్వెన్షన్స్‌కి ఇప్పటి వరకూ ఎంతోమంది క్రీడాకారులని ఆహ్వానించాము. కపిల్‌దేవ్, పుల్లెల గోపీచంద్, గుత్తాజ్వాలా, పి.వి. సింధు, కోనేరు హంపీ ఇలా ఎంతోమంది క్రీడాకారుల్ని ఆహ్వానించి సత్కరించాం. సంస్కృతీ, సాహిత్యాలే కాకుండా క్రీడలకి కూడా పెద్దపీట వేసింది తానా. ఎన్నో క్రీడాసంబంధిత కార్యక్రమాలు అమెరికాలోనూ, ఇండియాలోనూ నిర్వహించి యువతని ప్రోత్సహిస్తున్నాం.

తానా సంస్థ తరపున విజేతలందరికీ పేరు పేరునా మరోసారి ప్రత్యేకాభినందనలు.

ఈ విజయం వారిది మాత్రమే కాదు; మనందరిదీ!

ఇవన్నీ - ప్రతీ భారతీయుడూ గర్వించేలా చేసిన పసిడి క్షణాలు. మన ముందు తరాలకి స్ఫూర్తిదాయక విజయాలు.

ఈ విజయాలు మరో మూడేళ్లల్లో వచ్చే 2024 ఒలింపిక్స్‌లో మరిన్ని విజయాలకి బాట వెయ్యాలి. పరిశ్రమ, పట్టుదల యువతకి లక్ష్యం కావాలి.

మరో మూడేళ్లల్లో మరిన్ని బంగారు పతకాలు రావాలని ఆశిస్తూ -

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

**HERNDON.VA :** herndon.va@curielearning.com
**SOUTHRIDING.VA :** southriding.va@curielearning.com
**ASHBURN.VA :** ashburn.va@curielearning.com

**www.curielearning.com**

**One stop solution for your child's academic needs...**

# తానా నవలల పోటీ - 2021

# ఫలితాల ప్రకటన

తెలుగు నవలా సాహిత్యానికి పునర్వైభవం తీసుకురావాలన్న ఆకాంక్షతో 1997లో లాస్ ఏంజెల్స్ నగరంలో జరిగిన తానా మహాసభల సందర్భంగా, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మొదటిసారిగా నవలల పోటీ నిర్వహించింది. ఆ మొదటి పోటీలో చంద్రలత రచించిన రేగడి విత్తులు నవల 1,30,000 రూపాయల ఏకైక బహుమతిని గెల్చుకొంది. అప్పటినుంచి 2007 వరకు తానా నవలల, కథల పోటీని నిర్వహించింది. తిరిగి 2017లో నిర్వహించిన పోటీలో ప్రకటించిన రెండు లక్షల రూపాయల బహుమతిని పంచుకున్న మూడు నవలలు- శప్తభూమి, నీల, ఒంటరి- పాఠకుల అభిమానాన్ని ఎంతగానో చూరగొన్నాయి. శప్తభూమి నవలకు కేంద్ర సాహిత్య పురస్కారం లభించింది. 2019లో నిర్వహించిన నవలల పోటీలో ప్రకటించిన రెండు లక్షల రూపాయల బహుమతి సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి రచించిన కొండపొలం నవలకు లభించింది. ఈ నవల త్వరలో ప్రముఖ దర్శకులు క్రిష్ దర్శకత్వంలో సినిమాగా రాబోతోంది.

కరోనా కారణంగా 2021లో జరగాల్సిన మహాసభలు జరగకపోయినప్పటికీ ఆనవాయితీ ప్రకారం తానా నవలల పోటీని ప్రకటించింది. కథాసాహితి సహకారంతో నిర్వహించిన ఈ పోటీకి దేశంలోని అనేక ప్రాంతాల నుంచి, విదేశాల నుంచి 107నవలలు పోటీకి వచ్చాయి. ప్రాథమిక వడపోత అనంతరం మిగిలిన నవలలను ప్రముఖ రచయితలు **మధురాంతకం నరేంద్ర, మహ్మమద్ ఖదీర్‌బాబు** న్యాయనిర్ణేతలుగా పరిశీలించారు. వారి ఏకగ్రీవ నిర్ణయం మేరకు నాలుగు నవలలను అంతిమ పరిశీలనకు అమెరికాలోని తానా ప్రచురణల కమిటీకి పంపడం జరిగింది. ఈ నాలుగు నవలలు విభిన్న కథావస్తువుతో రాసిన నవలలు. తానా పూర్వ అధ్యక్షులు, ఈ పోటీ నిర్వాహకులు **డా॥ జంపాల చౌదరి,** తానా ప్రచురణల కమిటీ ఛైర్‌పర్సన్ **చంద్ర కన్నెగంటి,** రచయితలు **కొత్తావకాయ సుస్మిత, మెడికో శ్యామ్** న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ మొత్తం పోటీ నిర్వహణలో న్యాయనిర్ణేతలకు రచయితల పేర్లు తెలియజేయకుండా కేవలం కోడ్ నెంబర్ల ద్వారా మాత్రమే నవలలను అందజేయడం జరిగింది.

ఈ నవలలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ప్రకటించిన రెండు లక్షల బహుమతి మొత్తాన్ని రెండు నవలలకు సమానంగా ఇవ్వాలని న్యాయనిర్ణేతలు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

**మున్నీటి గీతలు - చింతకింది శ్రీనివాసరావు,** విశాఖపట్నం
**అర్ధనారి - బండి నారాయణస్వామి,** అనంతపురం

బహుమతి మొత్తాన్ని రచయితలకు తానా త్వరలో అందజేయడంతో పాటు ఈ నవలలను ప్రచురిస్తుంది. గత నవలల వలెనే వీటిని కూడా తెలుగు పాఠకులు ఆదరిస్తారని తానా నమ్ముతోంది.

ఈ పోటీలో పాల్గొన్న రచయితలకు, న్యాయనిర్ణేతలకు, పోటీ నిర్వహణలో సాయపడిన కథాసాహితి సంస్థకు, వాసిరెడ్డి నవీన్‌కు తానా తరపున కృతజ్ఞతలు. శ్రీ తాళ్లూరి జయశేఖర్ (తానా అధ్యక్షులు, 2017-2019) ఈ పోటీ నిర్వహణకు విశేష సహకారాన్ని అందించారు.

బహుమతి గెలుచుకొన్న రచయితలకు మా అభినందనలు.

**అంజయ్య చౌదరి లావు**
తానా అధ్యక్షులు

**డా॥ జంపాల చౌదరి**
తానా పూర్వ అధ్యక్షులు
పోటీ కార్యనిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు

కథ



✻ శివ సోమయాజుల



# అనామిక

**మార్చ్ నెల...**

ఇంకా చలి తగ్గలేదు.

మా బే ఏరియా వెదర్ కూడా నాలాగే ఎప్పుడూ అయోమయంగా ఉంటుంది. కిటికీలోంచి చూశాను. Tulips, Daffodils... మొలకలెత్తుతున్నాయి. మరోపక్క లాన్ అంతా పక్కింటోడి ఓక్ ట్రీ నుంచి రాలి పడిన ఆకులు.

రేక్ చేసి ఎంత కాలమయ్యిందో! దూరంగా నారింజ చెట్టు. వడలిపోయిన పండ్లతో కృంగి ఏడుస్తున్నట్టుగా ఉంది. కోసి మరి చాలా రోజులయ్యింది. మొత్తం దృశ్యం చాలా depressingగా అనిపించింది. కాస్త విసురుగానే shutters మూశాను.

నాలుగు బెడ్రూముల విశాలమైన పెద్ద ఇల్లు. అయినా ఆ ఇంటి గోడలే కురుచుకుపోయి నాకు ఊపిరాడనివ్వటం లేదు. పిల్లలిద్దరూ కాలేజీకని ఇల్లు వదలి వెళ్లక ముందర ఇక్కడ చాలా సందడిగా ఉండేది. ఇరవై ఏళ్లపైగా నా వైవాహిక ఒంటరితనాన్ని నేను గుర్తించలేకపోవటానికి కారణం నా పిల్లలే. వాళ్లే నా ప్రపంచంగా బ్రతకటం వల్ల 'model mother' అన్న ట్యాగ్ తగిలింది. చివరికి అది మాత్రమే మిగిలింది!

శ్రీధర్, నేను విడాకులు తీసుకొని ఆరు నెలలవుతోంది. నేనే పోరాడి మరీ సాధించుకున్నాను. ఒంటరి పోరాటం. నన్నర్థం చేసుకున్నవాళ్లు తక్కువ. తప్పు వాళ్లది కాదు. మన భారతీయ సామాజిక కొలమానం ప్రకారం ఆదర్శ భర్తకి కావలసిన అర్హతలు దాదాపు అన్నీ ఉన్నాయి శ్రీధర్‌కి. మంచి ఉద్యోగం, సంపాదన... పిల్లలకి అడిగినదల్లా సమకూర్చే ఒక మంచి ఫాదర్.

'తాగుబోతా?' 'అఫైర్ ఏమన్నా నడిపాడా?' 'నిన్నేమైనా ఫిజికల్‌గా హింసించాడా?' 'నీపైన ఏమన్నా ఆంక్షలు పెట్టాడా?' 'అవన్నీ కాకపోతే, మరేమిటే నీ బాధ?'- అని నా అమ్మే నన్ను దులిపేసింది.

“ఇన్నేళ్లు పట్టిందే ... irreconcilable differences అని గుర్తించడానికి?“ బాధతో అడిగాడు నాన్న.

'నడి వయస్సులో కూడా అందంగా ఉంటుందిగా.. ఎవరితోనో ప్రేమలో పడిందేమో'- లాంటి పుకార్లు.

'ఇన్నేళ్లైనా ఇంకా నీ నీరజ్‌ని మర్చిపోలేదా,' అంటూ అనుమానపడ్డ స్నేహితురాళ్లు.

'Why mom? What did Dad do to you? Why are you doing this to us?'- చాలా బాధపడ్డాడు అభి, మా అబ్బాయి.

'How will you live alone Mom? Who will take care of Dad?'- ఆదుర్దాపడింది, మా కూతురు కీర్తన.

ప్రేమ, సాన్నిహిత్యం, వాటి రాహిత్యంలాంటివి నిషిద్ధ విషయాలు కాబట్టి ఎవ్వరూ వాటి గురించి వాకబు చెయ్యలేదు. అవి లేకుండానే, సర్దుకుపోయి కొంతకాలం, అలవాటైపోయి జీవితకాలం, గడిపేసిన జీవితాలెన్నో. బహుశా, హద్దులు లేని ప్రేమనీ, దాని లోని లోతునీ నీరజ్‌తో ముందరే అనుభవించి ఉండటం వల్ల కావచ్చు... నావల్ల కాలేదు. బాధ్యతల నెపంతో ఆలస్యం చేశాను. అంతకంతా అనుభవించాను.

ఉన్నంతలో నన్ను కొద్దిగా అర్థం చేసుకొన్నది ఎవరైనా ఉంటే, అది నా అత్తగారు, మాధురి. పెళ్లైన కొత్తల్లోనే నాకొక స్నేహితురాలిలాగా సలహాలిచ్చేది. 'మా వాడికి అన్నీ వాళ్ల నాన్న పోలికలే... పెద్దగా ఏదీ కమ్యూనికేట్ చెయ్యడు. నాలుగు మాటలకొక మాట. నీకు వీడితో బోర్ కొట్టకుండా ఉండాలంటే నువ్వేదైనా వ్యాపకం పెట్టుకో. అత్తగారని సందేహించకుండా నీకే మాట సాయం కావాలన్నా నాకు కాల్ చేస్తూ ఉండు,' అని అమెరికా కాపురానికి వచ్చే ముందు చెప్పి పంపింది.

***సోమయాజుల శివకుమార్ 'యాజి' కలం పేరుతో రచనలు చేస్తున్నారు. వీరి మొదటి కథ పగడమల్లెలు . మై హార్ట్ బీటింగ్... అదోలా అనే సినిమాకు మాటలు అందించడం ద్వారా వీరి రచనావ్యాసంగం మొదలయింది. సంగీతం పట్ల ఆసక్తి. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఉన్న పాలో ఆల్టోలో నివాసం.***



కొత్త కాపురంలో జరిగే గిల్లికజ్జాల గురించి చెప్పటం ఇష్టంలేక నేనే ఆమెతో ఎక్కువగా షేర్ చేసుకొనేదాన్ని కాదు. అలా మనసు విప్పి మాట్లాడుకోకపోవటం ఒక అలవాటుగా ఎప్పుడు మారిందో కూడా నేను గుర్తించలేదు.

విడాకుల ప్రస్తావన నేను తీసుకొచ్చినప్పుడు మొదట నేను జోక్ చేస్తున్నాననుకున్నాడు శ్రీధర్. తరవాత చాలా కోపం వచ్చింది అతనికి. ఎన్నో నెలలు మాట్లాడలేదు. లాయర్ నుంచి వచ్చిన కాగితాలు

చూడంగానే చాలా బాధపడ్డాడు. కాళ్లావేళ్లా పడ్డాడు. కన్నీళ్లు కార్చాడు. జాలేసింది. కొద్దిసేపే. ఎన్నో ఏళ్లుగా కరడు కట్టుకుంటూ వస్తున్న నా హృదయం పైన, ఆ తుంపర్లుపడి ఆవిరవ్వటానికి పెద్దసమయం పట్టలేదు.

ఇలా రోజూ పలకరించిపోయే జ్ఞాపకాలకు అడ్డు పడుతూ 'టింగ్' అని మోగింది నా ఫోన్. ఫేస్‌బుక్‌లో 'Educate India' గ్రూప్‌లో, నీరజ్ కొత్త పోస్ట్ పెట్టాడు. మారుమూల గ్రామాలలో అతను చేస్తున్న అనేక విద్యా కార్యక్రమాల గురించే ఉంటాయి, అతని పోస్టులన్నీ. ఒక రెండేళ్ల క్రితమే మా ఇద్దరికీ పునఃపరిచయం. ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపితే, అసలు గుర్తుపట్టలేకపోయా. బట్ట తల, నెరసిన గడ్డం, బక్క పల్చని శరీరం. పాత విషయాలేమీ అస్సలు ఎప్పుడూ మాటల్లోకి తెచ్చేవాడు కాదు. ఎంతసేపూ తన ఆశయ సాధన, వాటి ప్రణాళికలూ. ఇవి మాత్రమే.

నేనే చొరవ చేసి అడిగానొకసారి, 'పెళ్లెందుకు చేసుకోలేదని?' గిరిజన ప్రాంతాలలో మట్టి మనుషుల మధ్య తిరుగుతూ, జీతం లేని టీచర్ ఉద్యోగికి సరిపోయే సహచరిణి దొరకక అని నవ్వుతూ కొట్టి పారేశాడు.

ఎప్పుడన్నా శలవల్లో వచ్చి తన కార్యక్రమాలలో పాల్గొనమని అడిగేవాడు. నేనెప్పుడూ నవ్వుతూ కొట్టి పారేసేదాన్ని. నాకంత ఓపిక , సేవాతత్పరత ఎప్పుడూ లేవు మరి.

ఫోన్ మొగింది. పల్లవి. నాకున్న అతి కొద్దిమంది స్నేహితురాళ్లలో ముఖ్యురాలు. గత ఆరు నెలలుగా రోజూ నన్ను ఛీర్ చేద్దామని కాల్ చేసి బోర్ చెయ్యటం, దానికీ నాకూ కూడా అలవాటైపోయింది. మళ్లీ అదే పాట మొదలెట్టింది.

"ఎలా ఉన్నావే ఈరోజు?"

"రోజూలాగానే..."

"ఎన్నాళ్లని ఇలా? నీకెన్ని ఆప్షన్స్ సజెస్ట్ చేశాను? అన్నిటికీ ఎవో పిచ్చి కారణాలు చెప్తావు? "

"సరే ఈ రోజు మంచివి చెప్పటానికి ట్రై చేస్తా."

"చెప్పు.. నేను ఈ ఇంటి నుంచి బయటపడి ఏమి సాధించాలో?"

"సంకల్పం ఉండాలే కానీ, ఏమైనా చెయ్యచ్చు. Music, Dance, Painting, Drama ఏమైనా నేర్చుకోవచ్చు. పోనీ నాతో రా.. Bar hopping, Partying... లైఫ్ ఎంజాయ్ చెయ్యచ్చు... సరైనోడు తగిలితే, కొత్త



లైఫూ మొదలెట్టచ్చు. You still look so awesome! నీకు ఒక టిండర్ ప్రొఫైల్ చేస్తాను... ఎడా పెడా స్వైప్ చెయ్యచ్చు. This is USA baby! Land of the Free and Home of the Brave! You are finally free now. You just need to be brave."

"కొత్త బంధాలు పెంచుకొనే ఓర్పు, కొత్త జీవితాన్ని కోరుకొనే ఉత్సాహం లేవు నాకు. నువ్వు చెప్పావనే ఒక ఇండియన్ సపోర్ట్ గ్రూప్ చేరాను. ఏమి సాధించాను? మొదట్లో నాలాంటి వాళ్లని చూసి కొంత ఊరటపడ్డాను. ఒకావిడేమో వయొలిన్ విద్వాంసురాలు. కొత్త మ్యూజిక్ స్కూల్ పెట్టి చాలా స్టూడెంట్స్ తో సక్సెస్ అయ్యింది. మరొకావిడ కవితలూ, కథలూ మొదలెట్టి కొద్దికాలంలోనే పేరు తెచ్చేసుకొంది. డాన్స్, బిజినెస్, Software, ఇలా వేర్వేరు రంగాలలో ఏవేవో మొదలెట్టేశారు. మరి ఏ ప్రత్యేకతా లేని, నాలాంటి వాళ్ల సంగతేమిటి? కనీసం డబ్బు అవసరం కూడా లేదు నాకు, మరి నేను దేనికోసమని ఎదురుచూడాలి? అసలు రోజూ బెడ్ నుంచి ఎందుకు దిగాలి? రోజూ నేను పడుకునే ముందు ఆ దేవుడిని కోరుకొనేదేమిటో తెలుసా? ఆ నిద్ర నుండి లేపొద్దని."

ఏడ్చేశాను...

ఈ ఆరు నెలలగా ఉన్న ఆనకట్ట ఒక్కసారిగా తెగిపోయింది.

"Come on now. నేనిప్పుడే బయల్దేరి వస్తున్నాను," అని కట్ చేసింది పల్లవి.

మనస్సెందుకో ప్రశాంతంగా అనిపించింది. తుఫాను తరవాతి స్తబ్ధత.

అమ్మాయి కీర్తన నుంచి కాల్. 'Mummy... missing you!' అంటూ. First year college.. class assignments ఎక్కువయ్యాయి. ప్రెజర్ పెరిగిపోయిందని వాపోయింది. హైస్కూల్‌లో ఉన్నప్పుడు నేను ఎంత ప్రోత్సహిస్తూ వెన్నంటే ఉండేదాన్నో గుర్తు చేసుకొని మరీ బాధపడింది. ఫోన్‌లో నాకు చేతనైనంత సర్దిచెప్పి పెట్టేశాను.

అబ్బాయి అభి నుంచి ఈమైల్. తన క్లాస్ ఎస్సే ఒకటి అర్జెంట్‌గా ప్రూఫ్ రీడ్ చెయ్యమని. ఆ పన్లో పడి, అసలు పల్లవి సంగతే మర్చిపోయాను. రెండు గంటల తరవాత చూశాను తన మెసేజ్. తనకి అర్జెంట్ పనివల్ల రాలేకపోతున్నాననీ, ధైర్యంగా ఉండమనీ.



డోర్ బెల్ మ్రోగింది. ఈ సమయంలో ఎవరబ్బా అని చికాకు పడుతూనే వెళ్లి చూసాను. మా అత్త గారు మాధురి నుంచుని ఉంది. వాకింగ్‌కి అని బయల్దేరి ఒక్కసారి చూసిపోదామని వచ్చినట్లుంది. తలుపు తెరిచాను. ఒకరినొకరు కాసేపు అలా మౌనంగా చూసుకొన్నాం. 'ఎలా ఉన్నారు,' అని అడగటానికి కూడా సంకోచం, ఇద్దరిలో కూడా.

"నేను రేపే ఇండియా వెళ్లిపోతున్నాను. వెళ్లే ముందు నిన్ను చూసిపోదామని వచ్చాను."

"ఇంకొన్నాళ్లు ఉంటారనుకున్నానే. అప్పుడేనా?"

"నా అవసరం ఇక్కడ లేదనిపించింది..."

ఒకప్పుడు ఆ ఇంట్లో మేమిద్దరం కలిసి ఎన్నో వేసవి సెలవలు గడిపాం. గొప్ప స్నేహితులుగా కాకపోయినా, అత్తా-కోడళ్ల కంటే కాస్త ఇష్టబంధమే! వివాహబంధంతో పాటు ఇదీ తెగిపోవాలా? ద్వారానికి అటూ ఇటూ నుంచుని వున్న మా ఇద్దరి మధ్య దూరం మరీ దాటలేనంతగా పెరిగిపోవాలా? నా ఆలోచనల్లోని చిన్నతనాన్ని నేను గుర్తించేలోపే, ఆవిడే చొరవగా లోపలికొచ్చింది.

కాసేపు పైపై మాటల తరవాత ఆవిడే చనువుగా,

"మీ ఇద్దరినీ చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. ధైర్యంగా తెంచుకున్న నువ్వైనా కొంత ప్రశాంతంగా ఉంటావనుకున్నాను. కానీ నువ్విలా..."

"అత్తయ్యా... నన్ను నేను కోల్పోయాను... నాకు నేను దొరికేదాకా... నాకు ఈ సఫరింగ్ తప్పదు..."

"ఒక్కటి చెప్పనా... మీ ఇద్దరికీ పెళ్లైన వెంటనే

అంత త్వరగా ఒకళ్ల తరవాత ఒకళ్లు పిల్లలు పుట్ట కుండా ఉండుంటే, మీరు ఇంతకాలం కలిసి ఉండే వాళ్లు కాదేమో! పిల్లల కోసం సర్దుకుపోయే తొందరలో, ఒకరినొకరు అర్థం చేసుకొనే తీరిక లేకపోయింది మీకు. పిల్లలు లేట్ అయ్యుంటే, మీరు ఒకరికొకరు సరిపోరని త్వరగా తెలుసుకొని బయటపడేవాళ్లేమో!

"ముఖ్యంగా నువ్వు.. పిల్లలిద్దరూ స్కూల్‌కి వెళ్లటం మొదలెట్టాకన్నా నీకు సమయం దొరికుం డాలి. కానీ నువ్వేమో, ఎప్పుడూ వాళ్ల చదువుల వెంటే. స్కూల్ బోర్డ్‌లో చేరావు. తెగ వలంటీరింగ్ చేసేదానివి ఆ స్కూల్లో. వాళ్లు కాలేజికి, నిన్ను వెనకాలే రాని చ్చుంటే అక్కడికీ పరిగెత్తేదానివేమో!"

నేనున్న మానసిక స్థితిలో, ఆవిడ లాజిక్ అస్సలు రుచించడంలే. ఎక్కడో విజ్‌డం టూత్ నెప్పి తలపుకు వస్తోంది. ఇంకాసేపు కూర్చొని, నా ఒంటరితనానికి నన్ను మళ్లీ వదిలేసి వెళ్లిపోయింది అత్తయ్య. ఫోన్‌లో మళ్లీ టింగులు మొదలయ్యాయి.


Thank you so much mom for your wonderful feedback- అభి నుంచి ఇంకొక ఈమైల్.

I'm feeling much better after talking to you mom- కీర్తన మెసేజ్.

అవి చదువుతుంటే, చాలా రోజుల తరవాత నా పెదాలపైన అనుకోకుండా ఒక చిరునవ్వు చేరింది. దానితోపాటు అది ఎందుకు అన్న ఆలోచన కూడా పుట్టింది. ఇన్నేళ్లు నన్ను వివాహబంధంలో కట్టిపడేసిన ఆ బంధమేదో బుర్రకి తట్టింది. నాపైన ఆధారపడుతూ పెరిగిన నా పిల్లలు, గూడు వదలి వెళ్లినా, నన్ను ఎందుకు మిస్ అవుతున్నారో, ఇంకా నా నుంచి ఏ సహాయం కోరుకుంటున్నారో- అదే నా ప్రత్యేకత అని నాకర్థమయ్యింది.

మూసి ఉన్న కిటికీ షట్టర్స్ తెరిచాను. బే ఏరియా మార్చ్ మాసం చలి వెచ్చగా తాకింది. లాన్‌లో ఎండిన ఆకుల మధ్యలోంచి తొంగిచూస్తున్న పచ్చని గడ్డి అందంగా మెరుస్తోంది. చెట్టుకున్న ఎండిపోయిన నారింజపండ్ల మధ్య కొత్త పిందెలు నా కంటికి తగిలాయి. ఒక కొత్త ప్రపంచం కనిపించింది.

ఫేస్‌బుక్ మెసెంజర్‌లో నీరజ్‌కు మెసేజ్ పెట్టాను. 'ఒక వారంలో ఇండియా వస్తున్నాను,' అని.








*Commercial complex leased to an Educational Institution located at MG Road is For Sale.*

*The complex contains 43,000 square feet on three floors. The monthly rent is $350,000.00 rs which will be increasing next year."The tenant will vacate in one year if desired. The property includes two acres of land with adequate parking and in a prestigious upcoming neighborhood. "The offering price is $15 million USA dollars. We will provide a mortgage to the qualified buyer with 30% down. The real estate taxes are $61,000.00 rs."The property was built in 1996 and in excellent condition."*

*"Interested parties please contact:*

**PRASAD MEDEPALLI**

(201) 364-7551. or email me at: vasanta07@gmail.com


మరో
ప్రయాణపు జ్ఞాపకాలు

# బాపుగారి బొమ్మ చివరి బొమ్మ

నేనెక్కిన కోటిపల్లి రాజమండ్రి వయా రాజానగరం బస్సు సోమేశ్వరం, రాయవరం, తొస్సిపూడి, మా అమ్మమ్మగారి ఊరైన బలభద్రపురం దాటేకా చాగల్నాడులో వున్న బాలవరం, పల్ల కడియం, రాజానగరం రూట్లోంచి రాజమండ్రి గోకవరం బస్టాండ్లోకొచ్చాగింది.

అక్కడ్నించి నా ఆరెంజ్ కలర్ రెగ్జిన్‌బేగ్‌ని భుజానికి తగిలించుకుని నడుచుకుంటా రెల్వేస్టేషన్లోకొచ్చేను.

హౌరామెయిల్లో రాజమండ్రి నించి మద్రాసు వెళ్లడానికి టిక్కెట్టు పద్దెనిమిది రూపాయలు. అరచేతి కంటే వెడల్పాటి వందరూపాయల నోటు పట్టుకుని కిటికీ కన్నంలోకి చెయ్యి దూరిస్తే టిక్కెట్టూ చిల్లరా ఇచ్చేడా బుకింగ్ క్లర్కు.

సామర్లకోట దాటిందంట రైలు. జారిపోతున్న నా చవకరకం రెగ్జిన్ బేగ్గు భుజమ్మీదికి లాక్కుంటా ప్లాట్ ఫారమంతా కలతిరుగుతుంటే పుస్తకాలబండి దగ్గర నిలబడ్డ ఒకాయన ఆ బండికి నాలుగు పక్కలా వేలాడగట్టిన ఎమెస్కో పాకెట్ బుక్స్‌నే చూస్తున్నాడు. ఒకటీ రెండూగాదు, బోల్డు పుస్తకాలు. అన్నింటికీ బాపు వేసిన ముఖచిత్రాలే.

ఆ బొమ్మల్నలా సీరియస్‌గా చూస్తున్న మనిషిని నేను చూస్తున్నాను.

తల ముందు సగం వూడిన నల్లటి జుట్టు, కళ్లద్దాలూ, లేత నీలం హాఫ్‌హేండ్స్ టెర్లిన్ షర్టూ నల్లటి టెరికాటన్ పాంటూ, బాటా చెప్పులు. ఆ మనిషినే పరకాయించి చూసేకా ఆయన బాపుగారని తేలిపోయింది.

నా జీవితంలో నేను రాసిన మొట్టమొదట కథకి బొమ్మేసిన బాపు. నేను రాసిన మొట్టమొదటి నవలకి ముఖచిత్రమేసిన బాపు. ఆయన నా కథకి



బొమ్మేస్తే చాలు నా జన్మధన్యం అని రచయితలు తెగ ఇదయిపోయే బాపు.

రైలు అనపర్తిలో ఆగిపోటం వల్ల అరగంట లేటు అంటా స్పీకర్లోంచి ఎనౌన్స్‌మెంటు.

ఆ ప్లాట్‌ఫారమ్మీద ఆయనెటు తిరిగితే నేనటు తిరుగుతా ఆయన్నే ఫాలో అవుతున్నాను. అలాగ కొంత దూరం తిరిగేకా ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం షెల్టర్ కిందున్న వాళ్ల జనం మధ్యలోకొచ్చేసేరు బాపుగారు.

తెల్లపంచా ఓపెన్ షర్టూ వేసుకున్న ముళ్లపూడి వెంకటరమణగారు, ఫుల్‌హేండ్స్ చిన్నిగళ్ల షర్టు టక్ చేసుకున్న బీవీఎస్ రామారావూ ఎమ్మీయెల్‌గారూ అప్పుడే అక్కడికొచ్చిన బాపుగార్ని  ఎక్కడ తిరుగుతున్నావంటా అడుగుతున్నారు.

మాటాడుకుంటుంటే వాళ్లెనకాల జేరి వింటున్నాను. కొత్తగా మొదలెట్టబోయే ముత్యాలముగ్గు అనే సినిమా లొకేషన్లు చూసుకోడానికి ఇంతకు ముందు సాక్షి, బుద్ధిమంతుడు తీసిన పులిదిండి, ర్యాలి గ్రామాలు మళ్లీ చూడ్డానికొచ్చేరంట.

వాళ్ల మాటలు వింటుంటే ఎల్.పి. రికార్డ్‌లో పాటలు వింటున్నట్టుంది నాకు.

చాలాసేపటికొచ్చిన మెయిల్ ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్లోకి వాళ్లంతా వెళ్తే, ఒకళ్ల మీదొకళ్లు పడి తొక్కేసుకుంటున్న జనరల్ బోగీలోకి నేను దూరేను.

తెల్లవారుజామున మద్రాస్ సెంటర్లో ఆగిన భోగిలోంచి దూకిన నేను బాపూగారు ఎక్కినా ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్లోకెళ్లి చూస్తే ఎప్పుడెళ్లిపోయేరో ఖాళీగా వుందది.

*

మా పసలపూడి నిర్మాతలు సిరిసిరిమువ్వ సినిమా తీస్తున్న రోజులవి. వాళ్ల ప్రొడక్షన్ ఆఫీస్ ట్రస్ట్‌పురం ధర్ట్‌క్రాస్ స్ట్రీట్‌లో కొడవటిగంటి కుటుంబరావు గారింటవతలుంది. ఆ ఆఫీసు వెనకున్న ఔట్‌హౌస్‌లో అద్దెకుంటున్న కుర్రగేంగ్‌లో జోజి (అసలు పేరు



ఎస్. రాజేశ్వరరావు, పి.బి. శ్రీనివాస్, బాపు, ముళ్లపూడి వెంకటరమణ

మంగలి డాక్టరుగారి చిన్నబ్బాయి సుబ్రమణ్యం)ది ఘంటసాల నేచర్‌గల వాయిస్. ప్లేబేక్ సింగరవ్వాలన్న ప్రయత్నంలో మ్యూజిక్ డైరెక్టర్ జె.వి. రాఘవలుగారి కూడా తిరుగు తున్నాడు. ఇంకో మనిషి శేఖర్. కృష్ణ గార్లాంటి హీరో అవ్వాలనేది అతని ఏంబిషనంట. మూడో మనిషి హైదరాబాదు నించొచ్చిన ఆనంద్. మ్యూజిక్ సైడ్ ట్రై చేస్తున్నాడు. వాళ్లలోకి చేరిన నా తాపత్రయమంతా డైరెక్టరవ్వాలని.

మధుమతిలాంటి గొప్ప సినిమాలు (నా దృష్టిలో) తియ్యాలంటే సాహిత్యం బాగా చదవాలి. ఏండ్రూ టార్కొవ్స్కీ, డేవిడ్ లీన్ లాంటోళ్ల సినిమాలు చూడాలి. వీటితో పాటు బాపుగారి దగ్గర పనిచెయ్యాలి.

సిరిసిరిమువ్వకి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, సినిమాటోగ్రాఫర్, వి.ఎస్.ఆర్. స్వామిగారి తమ్ముడూ అయిన పట్టాభిగారి ద్వారా బాపుగారి అడ్రస్ పట్టుకున్న నాకు రేపొద్దుటే ఆ బాపుగార్ని కలవబోతున్న నాలో రకరకాల ఆలోచన్లు ఆ రాత్రి.

తెల్లారి ఎండెక్కేకా ట్రస్ట్‌పురంలో 12B బస్సెక్కి ఆళ్వార్ జంక్షన్‌లో దిగేను. ఎడంపక్కనున్న ఆ పాత కాలం నాటి ఇల్లు కమల్‌హాసన్‌ది. ఎదురుగుండా శ్యామ్‌కో హోటలు. కుడిపక్కనున్న రెండు దారుల్లో ఒకటి పట్టుకుని ముందుకెళ్తే ఆనంద్ హోటలు. అక్కడికెళ్లేకా ఒక తమిళతన్ని తెలుగు సినిమా డైరెక్టర్ బాపుగారి ఇల్లెక్కడా? అనడిగితే, 'తిన్నగా వెళ్లి లెఫ్ట్‌కి తిరుగు,' అంటా వెళ్లిపోయాడు.

పసలపూడిలో వున్నప్పుడే 30 రోజుల్లో తమిళ భాష చదువుకుని రైలెక్కడం వల్ల అరవంలో ఆడు చెప్పింది బానే అర్థమయింది.

తిన్నగా వెళ్లిపోయేకా లెఫ్ట్‌కి తిరిగి నాలుగడుగు లేసేనో లేదో ఆంధ్రా రిజిస్ట్రేషన్ లైట్‌బ్లూ కలర్ ఫియట్ కారు ఆ ఇంటిగేటు ముందాగుంది. అక్కడక్కడా పల్చగా నిలబడ్డ జనం తెలుగు మాటాడుకుంటు న్నారు. ఆగిపోయి వాళ్ల మాటలింటుండగా ఆగిన అంబాసిడర్ కారులోంచి దిగిన కాంచనగారు ఛెంగు ఛెంగుమంటా నడుచుకుంటా ఆ ఇంట్లోకెళ్లిపోయేరు.

కాసేపయ్యింది.

నిలబడ్డ జనం, 'డైరెక్టర్ గారొస్తున్నారు,' అను కుంటా ఎలర్టవుతున్నారు.

కాసేపటికి వైట్‌డ్రస్‌లో తెల్లగా నవ్వుతా ఇంట్లోంచొచ్చినాయన బాపుకాదు, వి.మధుసూదనరావు.

*

నేను రాసిన కథలూ, రెండు నవలలూ చూసిన వెంటనే ఆయన దగ్గర అసిస్టెంటు పనిచ్చిన మధు సూదనరావుగారి దగ్గరా తర్వాత కొమ్మినేని, యు.వి. బాబూ, సంతానం (తమిళ్), సింగీతం శ్రీనివాసరావూ ఇలా చాలామంది డైరెక్టర్ల దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్, డైరెక్టర్‌గా పనిచేస్తానే, నేను రాస్తున్న కథలకీ, నవలలకీ బొమ్మ లేస్తున్నారు బాపుగారు. వాటిని చూసుకుంటా తెగ సంబరపడిపోతున్న నాకు ఆయన దగ్గర అసి స్టెంట్‌గా పనిచెయ్యడానికి కాదు కనీసం కలవడానికే అవకాశం రావడంలేదు. చాలాసార్లు నాయుని క్రిష్ణ మూర్తిగారి కూడా వెళ్లాలని చూసేనుగానీ కుదర్లేదు.

ఆయన బొమ్మలంటే ఇంతాఅంతా గానంత ఇష్టం పెరిగిపోయిన నేను ఆయన చిన్నగీత గీసిన కాయితం ముక్క దొరికితే చాలు దాచేసుకునేవాణ్ని. ఆ బొమ్మలెవరి దగ్గరుంటే వాళ్ల దగ్గరకెళ్లిపోయేవాణ్ని. బాపు ఎగ్జిబిషన్ పెట్టే బొమ్మలు విజయవాడ నవోదయా రామ్మోహన్‌రావుగారి దగ్గరుంటే అక్కడికీ, ఆంధ్రజ్యోతి (వీక్లీ) ఆఫీసులో ఆనాడు కల్సిన పురాణం సుబ్రహ్మణ్యశర్మగారి దగ్గరకీ, రావి కొండలరావుగారి దగ్గరకీ ఇలా ఎవరి దగ్గర బొమ్మలున్నాయని తెలిస్తే వాళ్ల దగ్గరకెళ్లిపోయి రీకాపీ చేసుకున్న నేను మూడు పెద్ద పెద్ద ఆల్బమ్స్‌లో ఆ బొమ్మల తాలూకు బ్రోమైడ్స్ అంటిస్తుంటే...

చూస్తున్న వేమూరి సత్యంగారు ఈ బొమ్మల కలెక్షన్ మీద బోల్డు టైమ్ వేస్ట్ చేస్తున్నావంటా తిట్టేవారు.

స్వాతికి రాస్తున్న గాలికొండపురం రైల్వేగేటు అన్న సీరియల్‌కి బొమ్మలు కొత్తరకంగా వుంటే బాగుంట దనిపించి బాపుగార్ని కలిసేను.

"కొత్తరకం అంటే ఎలాగా?" నవ్వుతా బాపుగారు నన్ను అడుగుతుంటే రమణగారు పక్కనే వున్నారు.

చెప్పడానికి కొంచెం అటూ ఇటూ వూగిన నేను, "నేను రాస్తున్న ఈ సీరియల్‌లో లొకేషన్లు వాతావరణం నిజమైనవి. కేరెక్టర్లన్నీ కల్పించినవి. కాబట్టి ఆ లొకేషన్లు ఫొటోలు పెట్టి కేరెక్టర్లు మట్టుకి మీ లైన్ డ్రాయింగ్స్ వేస్తే బాగుంటదనిపిస్తుందండి," అన్నాను.

విన్న బాపుగారు తలెత్తి నన్నే చూస్తా, "కొత్త కాన్సెప్ట్... ఇలా కొత్త అయిడియాలు వస్తుండాలి. విన్నావా వెంకట్రావ్?" అన్నారు.

"చాలా బావుంది," అన్నారు రమణగారు.

సీనియర్సుం అన్న అహంకారానికి పోకుండా కొత్తవాళ్లకి కొత్తగా వస్తున్న ఆలోచనలకి స్వాగతం పలికే మహానుభావులాళ్లు.

అలా వాళ్ల కొత్తదనాన్ని, కొత్తగా వచ్చిన క్రియేటర్స్‌ని అందంగా వాళ్లు ఆహ్వానిస్తారనడానికి బోల్డన్ని ఉదాహరణలున్నాయి నా దగ్గర.

మనసు ఫౌండేషన్‌వారు వేస్తున్న శ్రీశ్రీ ప్రస్థాన త్రయం మూడు పెద్దపెద్ద వాల్యూమ్స్‌కి శ్రీశ్రీగారి ముఖచిత్రాలు మూడు వెయ్యాలి బాపుగారు. వాటిలో మధ్యలో బొమ్మవారి కంటే చాలా చిన్నవాడయిన కడలి సురేష్‌తో వేయించేరు.

అదేంటండని అడిగితే, "అతను మామూలు ఆర్టిస్ట్ కాదండి. నేనాయన ఫేన్‌ని తెలుసా?" అంటా వెన్నెల్లా నవ్వేరా బాపుగారు.

❊

*శంకరాభరణం* సినిమా చూసేకా తన్మయానందంతో విశ్వనాథ్‌గారి కాళ్లమీద పడిపోతుంటే షాకైపోయిన విశ్వనాథ్‌గారు, "ఇదేంటీ!!!" అన్నారు.

"మేం పాదనమస్కారం చేస్తున్నది ప్రతిభకి," అని అంటున్నప్పుడు చూశాను బాపురమణల్ని.

ఆ సినిమాకి నేను అసిస్టెంట్ డైరెక్టర్నే గాకుండా వెండితెర నవలారచయితని కూడా. బాపుగారి దగ్గరకెళ్లి ఆ వెండితెర నవలకి ముఖచిత్రం వెయ్యమని అడుగుదామనుకున్నానుగానీ ధైర్యం చాల్లేదు. ఏడిద నాగేశ్వర్రావుగారెళ్లడిగితే, అద్భుతమైన కవర్ పేజీలు రెండేసిచ్చేరు.

వాటికి రెమ్యునరేషనెంత అని నాగేశ్వర్రావు గారడిగితే, "ఈ గొప్ప సినిమాకి నా చేతిని కూడా ఈ విధంగా పడనియ్యండి," అంటా నవ్వేసేరు.

ఆ తర్వాత నేను రాసిన ఇంకో వెండితెర నవల *సీతాకోకచిలక*కి కూడా ముఖచిత్రం వేసేరు. నాకు తెల్సి ఆయన డైరెక్ట్ చేసిన సిన్మాలకీ రమణగారు రాసిన సినిమాలకీ తప్ప బయటవాళ్ల వెండితెర నవలల కేసింది ఒక్క నాకేనేమో!

❊


*మంచుపల్లకీ* సినిమాకి ముందు బాపుగార్నే డైరెక్టర్‌గా అనుకున్నారు నిర్మాతలు. కానీ ఏదేదో జరిగేకా చివరికి నేను డైరెక్ట్ చెయ్యాల్సొచ్చింది. బాపుగార్ని కల్సి ఈ విషయం చెపుదామనుకున్నానుగానీ ధైర్యం చాల్లేదు.

*లేడీస్ టైలర్* చూసేకా నాకు దగ్గరైపోయిన బాపు ఇక్కడ్నించి నా ప్రతి సినిమాకి టైటిల్ ఫోన్లో చెపితే చాలు టైటిల్ రాసేసి పట్టుకెళ్లమంటా ఫోన్ చేసేవారు. అర్జంటుగా బయల్దేరిపోయే నేను వేలకొద్దీ పుస్తకాలున్న ఆయన లైబ్రరీని మూడు వందల గంటల మ్యూజిక్ టేపుల్ని చూస్తా వుండేవాడ్ని.

అలా వెళ్లినప్పుడు రమణగార్ని కల్సి బాపుగారి గురించి అడిగితే ఆయన చెప్పేవారు.

టైముని వృధా చెయ్యకూడదు అన్నది బాపుగార్ని చూసి నేర్చుకోవాలి. రోజులో ఆయన నిద్రపోయేది చాలా తక్కువ గంటలలంట.

బాపుగారు జీవితంలో ఒకే సందర్భంలో మోడల్ని వాడేరంట.



ఎడిట్ సూట్‌లో బాపు

"ఏ సందర్భంలోనండీ?"

"కందుకూరి జనార్ధనాష్టకం బొమ్మలకి."

"మోడల్‌గా పనిచేసిన అమ్మాయెవరు సార్?"

"ఎవరో చిన్న రేంజ్ సినిమా ఆర్టిస్టు. రాయపేటలో వున్న స్వాగత్ హోటలు రూమ్‌లో ఆ మోడల్ని పెట్టుకుని బొమ్మలు గీయడం జరిగింది."

గోదాట్లో వాళ్ల లాంచీ ప్రయాణాలూ, మెహెదీ హసన్ని కల్సినప్పటి సంగతులూ ఇలాంటివి చాలా చెప్పిన రమణగారు శత్రువుల్ని కూడా వాళ్ళ మిత్రులుగా ఎలా చూస్తారో కొన్ని ఇన్సిడెంట్లు నవ్వుతా చెప్తుంటే షాకయిపోతా వుండేవాడ్ని.

❋

నా కథకి బాపు బొమ్మేస్తే నా జన్మ ధన్యం అనుకుంటారు చాలామంది రచయితలు అన్నానుగదా...

అలాంటిది నా కథలూ, సీనియల్స్‌కీ కలిపి రెండొందల ఏభై ఏడు బొమ్మలదాకా వేసేరు బాపుగారు. ఇవి గాకండా సినిమాల కోసం, పర్సనల్ విషయాల కోసం వేసినవి చాలా వున్నాయి. ఒకసారి నేనడిగిన గుడ్డమీద బొమ్మ వెయ్యడం కోసం బర్మాబజారెల్లి బ్రష్షులు కొనుక్కొచ్చేరు. ఆ బొమ్మ ఇప్పటికీ ఇంద్రగంటి కిరణ్మయిగారి దగ్గరుంది.


ఇవ్వాళ బాపు ఎగ్జిబిషన్ పెడితే అందులో నాకు వేసిన బొమ్మలు చాలా ఉన్నాయి.

ఇన్ని బొమ్మలు బాపుగారితో వేయించుకున్న నా జన్మ ధన్యం అనుకుంటానెప్పుడూ.

❋

నన్నెంత మెచ్చుకునేవారో అప్పుడప్పుడూ అంతలా తిట్టేవారు. బయటోళ్లకసలు చూపించనుగానీ, ఆయన తిడతా మెచ్చుకుంటా అప్పుడప్పుడు ఆశీర్వదిస్తా నాకు రాసిన ఉత్తరాలు బోల్డున్నాయి నా దగ్గర.

ఒకరోజు నాకు ఫోన్ చేసి, "ఒక నిమిషం మాటాడొచ్చా?" అంటా మొదలెట్టినాయన, "ఇప్పుడే మీ కథకి బొమ్మ వెయ్యడం మొదలెట్టాను. ఈలోగా వచ్చిన రమణగారు ఈ కథ చదివి ఒక ఫీల్‌కి గురయ్యి కళ్లమ్మట నీళ్లెట్టునెల్లిపోయేరు. ఒకోసారి ఇంతింత



బాపు, కె.వి. మహదేవన్

మంచి కథలు రాసే మీరు ఎందుకండీ కామెడీ అంటా అప్పుడప్పుడూ చెత్త సినిమాలు తీస్తున్నారు... మంచి సినిమాలు తియ్యండి. తియ్యగల్రు మీరు," అన్నారు.

ఒకరోజు ఆయన్ని చూడాలని వెళ్తే పైనున్న స్టూడియోలోకి రమ్మన్నారు. వెళ్లి కూర్చున్న నా మీదికి ఒక డి.వి.డీని విసిరికొట్టి, "ఎందుకండీ ఇలాంటి ట్రాష్ తీసి మా వేల్యుబుల్ టైముని పాడుచేస్తారూ?" అంటా తెగ కేకలేస్తుంటే భయం భయంగా ఆ డివిడి కవర్ చూసేను.

నైట్ శ్యామలన్ తీసిన 'ది విలేజ్' అనే ఇంగ్లీష్ సినిమా అది. అక్కడ్నించి ఆమాటా ఈమాటా అయ్యేకా నార్మల్ కండిషన్‌కొచ్చినాయన, "మీ దగ్గర డివీడీ కలెక్షన్ చాలా ఉందంట గదా?" అన్నారు.

"ఉందండి. పోగేస్తాను తప్ప మీలా చూడను," అన్నాను.

"జోకు బాగుందిగానీ, మీ ఇంటికొచ్చి నాకు నచ్చిన డివీడీలు పట్టుకెళ్లి మళ్లీ రిటన్ చేస్తాను. రానా?" అన్నారు.

"అయ్యో! అంతకంటే భాగ్యమా?" అన్నాను.

"భాగ్యమంటే గుర్తొచ్చింది. మొన్న రాత్రి మళ్లీ చూసేను ఏప్రిల్ 1 విడుదల. బాగున్న మీ సినిమాలు రెండు మూడుసార్లు చూడాలి. లేకపోతే అర్థంకావు," అంటా ఆగి, "ఎందుకండీ అలా డైలాగు మీద డైలాగు

ఎక్కించేస్తారూ? పైగా స్పీడు," అంటా కాసిని చురక లేసి హైదరాబాదొచ్చినప్పుడు ఓ రెండు డజన్ల డివీడీలు తీసుకెళ్లి నిత్యం చదవడం, చూడ్డం, బొమ్మలు గియ్యడం, తియ్యడమే పనయిన ఆ బాపుగారు, వాటిని చూసేకా జాగ్రత్తగా తిరిగి పంపేసిన బాపుగార్ని ఆదర్శంగా తీసుకుంటే చాలీ జన్మకి.

*

'బొమ్మర్షి బాపు' అన్న డాక్యుమెంటరీ తీసే నాయన మీద. దానికి స్క్రిప్టు శ్రీరమణగారు. టైటిల్ కూడా ఆయన పెట్టిందే. వ్యాఖ్యాత శ్రీ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యంగారు.

సంగీతం, దర్శకత్వం నేను.

ఆ డాక్యుమెంటరీకి నంది అవార్డొస్తే ఆ నందిని నా గదిలో పెట్టుకుని ఇంట్లో ఉన్న మిగతా షీల్డులూ, సన్మానపత్రాల్లాంటివన్నీ బలభద్రపురంలో వుండే మా మేనకోడలు కొడుకు బుజ్జికిచ్చేసేను.

*

ముళ్లపూడి వెంకటరమణ మరణించేరు.

ఈ వార్తవిన్న నేను అదోలాగయిపోయి అలా గుండిపోయేను.

రేపట్నుంచి బాపుగారి పరిస్థితేంటి... బాపుగారికి ప్రపంచంలో ఎవరు లేకపోయినా పర్లేదు ఏమిలేక పోయినా పర్లేదు. ఆఖరికి పీల్చుకునే గాలి లేక పోయినా పర్లేదు. ఈయన్లో సగమైన రమణగారు లేక పోతే ఎలా... అసలెలా అనీ???

ఇలా ఆలోచిస్తానే మూడు నాలుగురోజులు గడిపేసిన నాకు రావులపల్లి సునీతగారు ఫోన్‌చేసి, "ముళ్లపూడి వెంకటరమణగారు చనిపోయేరు గదా... బాపుగార్ని పలకరించడానికి చెన్నై వెళ్లాలనుకుంటు న్నాను. మీరూ వస్తారా తీసుకెళ్తాను?" అన్నారు.

ఆవిడ్నే చూస్తా, "వాళ్లు మీకు తెల్సా?" అన్నాను.

"వాళ్ల భక్తురాల్ని," అన్నారావిడ.

"సరే వెళ్దాం," అంటా ఆవిడతో బయల్దేరిన నేను అక్కడ బాపుగార్నెలా చూస్తానో అని చాలాసార్లను కున్నాను.

తీరా మేమెళ్లేటప్పటికి మా కెదురైన తమ్ముడు (రమణగారి తమ్ముడు కొడుకితను. అసలు పేరు ప్రసాద్ అయితే బాపుగారు 'తమ్ముడూ' అని పిలవడం తో అందరికీ అదే అలవాటైంది), "శ్రీరామరాజ్యం



శ్రీరామరాజ్యం వర్కింగ్ స్టిల్

పనిమీద అర్జంటుగా ఈ మధ్యాన్నం ఫ్లైటుకి బయల్దేరి హైదరాబాదు వెళ్లారు బాపుగారు,” అన్నాడు.

ఇంకే ఆలోచన్లూ రాలేదు.

హైదరాబాదు ఫోన్ చేసిన తమ్ముడు నేనొచ్చిన సంగతి చెపితే, ఆ ఫోన్ నాకిమ్మన్న బాపుగారు, “అయ్యో వచ్చేరా...” అన్నారు.

నేనేం మాటాడలేదు.

“మీరటెళ్తే, నేనిటొచ్చేనన్నమాట... గ్రీన్ పార్క్ హోటల్లో ఇప్పుడే దిగాను,” అన్నారు.

“రావులపల్లి సునీతగారు కూడా వచ్చేరు సార్.”

“వారికి థ్యాంక్స్... మీరు హైదరాబాదులో దిగేకా నా దగ్గరకి రండి,” అని కట్ చేసేరు.

ఎయిర్‌పోర్ట్‌లో దిగేకా సరాసరి గ్రీన్‌పార్క్‌లో బాపుగారి రూమ్‌కెళ్లిన నేను, ఆ గదిలో నిశ్శబ్దంగా కూర్చున్న బాపుగారు అలా ఎంతసేపుండిపోయేమో!

చాలాసేపటి తర్వాత గొళ్లుమంటా చంటిపిల్లోడి కన్నా దారుణంగా ఏడుస్తున్నాయన్ని చూస్తుంటే భయమేసింది. అలాగెంతసేపు ఏడ్చేరో! అలా ఏడుస్తానే మీరెళ్లండి అన్నట్టు చెయ్యూపితే కదలాలో కదలకూడదో అర్థంగాని స్థితిలో లేచి, నేల చూపులు చూస్తా బయటికొచ్చేను.

తనలో సగమైన ఆ మిత్రుడి కోసం ఈ వయసులో ఇలా ఏడ్చిన మనిషిని నేను పుట్టేకా చూళ్లేదు. నేనే కాదు చాలామంది పుట్టేకా కూడా చూసుండరు.


స్నేహం దేవుడిచ్చిన వరం... ఎక్కడో చదివింది.

*

రోజులు గడుస్తున్నాయి.

లేచి అడుగు తీసి అడుగెయ్యలేకపోతున్నారు బాపుగారు. నోట్లోంచి మాట రావడంలేదు. దాంతో వారి రెండో అబ్బాయి చినబాబు (అసలు పేరు వెంకటరమణ) జాబుకి రిజైన్ చేసేసి బాపుగారితోనే వుంటున్నారని ఎవరో చెప్పేరు.

ఆయన బొమ్మల్లో ముఖ్యమైన వాటితో వెయ్యి పేజీల పుస్తకం, రఘురామరాజుగారు స్పాన్సర్ చేస్తున్నారు.



బాపు చిట్టచివరి బొమ్మ

బాపుగార్ని హాస్పిటల్లో చేర్చడం వల్ల ఆ పుస్తకం విషయం ఎంతవరకూ వచ్చిందో రఘుగారికి తెలీడం లేదు.

వాళ్ల వ్యాపారాల పనిమీద చెన్నైలో దిగిన రఘుగారు బాపుగారిని చూడ్డం కోసమని హాస్పిటలు కెళ్తే బాగా వీక్ అయిపోయిన బాపు కళ్లల్లో అదే నవ్వు... అదే ఆర్ద్రత.

కాసేపయింతర్వాత, “మీరు నాకు చెప్పిన ఆ పుస్తకం పని ఎంతవరకూ వచ్చిందండీ?” అన్నారు రఘుగారు.

జవాబు చెప్పడానికి బాపుగారి ముక్కులోంచీ నోట్లోంచీ చాలా పైపులెళ్లాయి లోపలికి. ఆ పరిస్థితిలో పక్కనే వున్న చినబాబుని కాగితం పెన్నూ తెమ్మని సైగ చేసేరు.

తెచ్చిన ఆ కాయితం పెన్నూ అందుకుని పుస్తకం బొమ్మగీసి పక్కన తయారీలో వుంది అని రాసి చూపించేరు రఘుగారికి. అదే ఈ జన్మకి ఆయన గీసిన చివరి బొమ్మ.

*

నిజామాబాద్‌లో వుంటున్న రచయిత, డాక్టర్... కేశవరెడ్డిగారింటి కెళ్తుంటే నాకు ఫోన్ చేసిన వరాగారు ఇందాకే బాపుగారు మరణించిన సంగతి పొడిగా చెప్పి ఫోన్ కట్ చేశారు.



# కొసరి పాటల కొసరాజు

కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.

కొసరాజు రాఘవయ్యగారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు' సినిమాతో గానీ జరగలేదు. 'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారితీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.

మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణీ చేశాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.

## కమలాకర కామేశ్వరరావు సినిమాలు

# కాంభోజరాజు కథ

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించిన సినిమాల్లో అన్నిటికంటే కొసరాజు కలం బలంగా కనబడే సినిమా అనంత లక్ష్మి ప్రొడక్షన్స్ వారి కాంభోజ రాజు కథ (1967).



ఈ కథ తెలుగు ప్రాంతాల్లో బుర్రకథగా ఎప్పటి నుండో ప్రసిద్ధిలో ఉంది. 1945లోనే కొసరాజు ఆప్తమిత్రుడు గూడవల్లి రామబ్రహ్మం మాయాలోకం అన్న పేరుతో అక్కినేని కథానాయకుడిగా ఈ కథను విజయవంతమైన సినిమాగా నిర్మించారు.


1967లో దగ్గుబాటి భాస్కరరావు, కొసరాజుగారి అబ్బాయి భానుప్రసాద్ నిర్మాతలుగా ఈ కథను మరలా తీయడం యాదృచ్ఛికం కాకపోవచ్చు. విఠలాచార్య మార్క్ జానపదాలు నేలవిడిచి సాము చేస్తున్న రోజుల్లో ఈ సినిమా మూలకథకు విధేయంగా, చక్కగా తీయబడిందని సమీక్షకుల ప్రశంస అందుకుంది.

కాంభోజరాజుకు సంతానం లేకలేక కలగటం, సవతులపోరులో పతివ్రత అయిన రాణికి అన్యాయం జరగటం, విధివశాత్తూ ఆమె కొడుకు శరాబందిరాజు అడవిలో పెరిగి పెద్దవాడవటం, సవతి అన్నలు అవివేకులుగా పరిణమించడం, తండ్రికి వచ్చిన వ్యాధికి మందు కోసం పుత్రులందరూ బయలుదేరటం, ఒక వేశ్య చేతిలో పరాజితులైన అన్నలను కథానాయకుడు ఆదుకోవడం, గంధర్వ కన్యను భార్యగా పొందటం, అన్నలు మందు తెస్తున్న తమ్ముడిని మోసం చెయ్యడం, ఇవన్నీ చూస్తే గులేబకావళి కథ (1962) సినిమా గుర్తొస్తుంది.

గులేబకావళి కథ మూలాలు మధిర సుబ్బన్న దీక్షితులు రచించిన కాశీ మజిలీ కథల్లో ఉన్నాయి.

తలిదండ్రుల వెతలు కుమారుడు తీర్చే మరో జానపదగాథ తెలుగునాట బుర్రకథగా బహుళ ప్రచారంలో ఉండి అనేకసార్లు విజయవంతమైన సినిమాగా తెరకెక్కిన బాలనాగమ్మను కూడా ఈ సందర్భంగా గుర్తుచేసుకోవచ్చు. బాలనాగమ్మ (1959), కాంభోజరాజు కథ సినిమాలలో బుర్ర కథకులు సూత్రధారులుగా కథారంభం చేసి నడిపిస్తారు.

2




కాంభోజరాజు కథ చిత్రంలో పద్దెనిమిది పద్యాలు పాటలు ఉన్నాయి. ఇవిగాక బుర్రకథ అయిదుసార్లు వస్తుంది. రెండు పాటలు నారాయణరెడ్డి వ్రాయగా మిగిలిన అన్ని గీతాలు కొసరాజు కలం నుండి జాలువారాయి. కొడుకు నిర్మాత హోదాలో వుండి, తను అన్ని పాటలూ వ్రాయగలిగి కూడా సినారెతో రెండు పాటలు వ్రాయించుకోవడం వారిద్దరి స్నేహాన్ని తెలియజేస్తుంది. నారాయణరెడ్డి, కొసరాజును 'బాబాయి' అని పిలిస్తే, కొసరాజు సినారెను 'అబ్బాయి' అని పిలిచేవారు.

బాలకవి, అవధాని అయిన కొసరాజు సినిమాకు పద్యరచన చేయటం అరుదుగానే జరిగిందని మనకు తెలుసు కాబట్టి ఈ సినిమాలోని అపురూపమైన పద్యాలు ముందుగా చూద్దాం.

కాంభోజరాజు (గుమ్మడి) తన ముద్దుల భార్య మాణిక్యాలదేవి పై మోహపరవశంతో చెప్పే చక్కని సీస పద్యం 'అందెల రవళితో'.

*అందెల రవళితో పొందైన నడకలు*
*మనసు ఝల్లన మచ్చుమందు వేయు*
*సిగవిడి పిరుదుల జీరాడు నెరికురుల్*
*దాటిపోనీక బందాలు వేయు,*
*పెదవులపై చిందువేయు లే నవ్వులు*
*వెన్నెల పూవుల విసరివేయు,*
*బంగారు తీగెల పరిహసించెడి వ్రేళ్లు*
*సరిగమ పదనిస స్వరము వేయు,*
*దివిని విడనాడి భువి మీద అవతరించు*
*దేవకన్య యీ బోటికి దీటురాదు,*
*అబలలకె కన్నుకుట్టు యీ అందమరయ*
*ఔరా! మదనునకైన నోరూరుగాదె!*

నవ్వులవెన్నెలలు అన్నది ఉన్నమాటే అయినా, పెదవులపై చిందువేసే నవ్వులు వెన్నెల పూవులను వెదజల్లటం అన్న అభివ్యక్తి ఎంత బాగుందో చూడండి.

సంతానం కోసం అలమటిస్తూ మాణిక్యాలదేవి పాడిన పద్యం 'గౌరి వరమున బుట్టిన కాంతనయ్య'. ఇది షట్పద తేటగీతి. మామూలుగా తేటగీతికి ఉండే నాలుగు పాదాలతో పాటు ఆమె అంతులేని దుఃఖానికి సూచనా అన్నట్టు మరో రెండు పాదాలు కలిపి సన్నివేశానికి అదనపు బలం చేకూర్చారు కొసరాజు.

*గౌరి వరమున బుట్టిన కాంతనయ్య*
*సుతుల బడయని నిర్భాగ్యవతి యటంచు*
*సతులతో నిండుసభలోన చౌకయైతి*
*సతము నినుగొల్చు పతికి సద్గతులు జూపి*
*సంతతి చిగుర్పజేసి మా చింతదీర్చి*
*మనుపగదవయ్య... తండ్రీ... ఉమామహేశా!*
*ఉమామహేశా!... ఉమామహేశా!!*

మాణిక్యాంబను కానలపాల్జేసిన రాజును గర్హిస్తూ వచ్చే పద్యం 'కరుణ రవంతలేక' చంపకమాలా వృత్తం.

*కరుణ రవంత లేక కులకాంతను సాధ్విని పూర్ణ గర్భిణిన్*
*పరమ దురంత హంతలగు*
*పత్నులమాటల నమ్మి అంధుడై*
*కఱకు చెఱన్ విధించి యిటు*
*కానలకంపుట మానవత్వమే?*
*హరహర యింతకన్న అధమాధమ కృత్యము*
*వేరె యున్నదే... ...?*

పశ్చాత్తప్తుడైన రాజు తన దురంతాన్ని తలచుకుని కుమిలిపోయే పద్యం 'ఓ రమణీయ గాత్రి'. ఈ ఉత్పల మాలలో సంబోధనా ప్రత్యయాలను (ఓ రమణీయ గాత్రి ఓ కరుణామయి) యతి స్థానాల్లో వాడుకోవటం ఒక విశేషం.

*ఓ రమణీయ గాత్రి చెలీ...*
*ఓ కరుణామయి దిక్కులేని ఆ*
*ఘోర వనాంతరాల యమకూపమునన్ బడి*
*కన్నుమూసితో...*
*క్రూరమృగాల ఆకలికి*
*గుండెలు కండలు అప్పగించితో*
*నీరైపోవు నా మనసు... నీకెటు దెల్పుదు*
*నీకెటు దెల్పుదు జీవితేశ్వరీ!...*

చివరి పద్యం 'ద్రవ్య దాహమునకు తపియించు నొక్కండు' ఆటవెలది అయినా, ఈ పాఠంలో (అయిదు సూర్యగణాల) పొట్టిపాదాలు రెండూ మధ్యలో కనిపించి (మూడు సూర్యగణాలు + రెండు ఇంద్రగణాలు వున్న) పొడుగుపాదాలు మొదట్లో చివర్లో కనిపిస్తాయి. నిజానికి రూలు ప్రకారం ఇలా ఉండ కూడదు. పాడటంలో సౌలభ్యం కొరకు ఈ మార్పు చేసి ఉండాలి. కీర్తి దాహమునకు కేరునొకడు అన్న పంక్తిలో కేరడం అంటే కూయడం, ఉత్సాహపడటం అన్న అర్థాలున్నాయి.

*ద్రవ్య దాహమునకు తపియించు నొక్కండు*
*కీర్తి దాహమునకు కేరు నొకడు*
*గొప్ప కొరకు... ప్రజల మెప్పు కొరకు...*
*సీత నడవికంపె రాముడు అక్రమముగ...*

## 3

పాటల విషయానికొస్తే ఈ సినిమా పబ్లిసిటీలో "ఎల్. విజయలక్ష్మి ఫిలిమ్ ఫీల్డునుండి నిష్క్రమించే ముందు చివరిసారి చేసిన నృత్యాలు చూడదగినవి. కొసరాజు, నారాయణ రెడ్డిగార్ల పాటలు, విజయనగరం కుమ్మరి మాష్టరు దళం బుర్రకథ యీ చిత్రానికి ప్రత్యేకాకర్షణలు," అని ప్రముఖంగా ప్రకటించారు.

బుర్రకథగా ప్రచారంలో వున్న కథ, పైగా బుర్ర కథలో అందెవేసిన చేయి కొసరాజు స్వంత సినిమా అవటంతో ఈ కళారూపానికి సినిమాలో ప్రధాన పాత్ర లభించింది. కథారంభంలో నాందీ ప్రస్తావన, అడవిలో పెరుగుతున్న శరాబంది వీరవిక్రమాలు, కాంభోజ రాజుకు రాచపుండు రావటం, తెలివితక్కువ రాకుమారులు బోగం రంగసాని పాలబడటం, చివరిలో ఉపసంహారవాక్యాలు- ఇలా రకరకాల సన్నివేశాలకు అమోఘంగా కొసరాజు వ్రాయగా, డి. ఏ. నారాయణ (విజయనగం కుమ్మరి మాష్టరు) దళం ప్రదర్శించారు. (కళాప్రపూర్ణ డా॥ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి వ్రాసిన ప్రసిద్ధ గ్రంథం 'తెలుగువారి జానపద కళారూపాలు' లో బుర్రకథ, జంగంకథ గురించి వ్రాస్తూ ఆధునిక బుర్ర కథకుల జాబితాలో డా॥ కుమ్మరి మాస్టారు పేరు ముందు వరసలో పేర్కొన్నారు. )

అన్ని భాగాలూ చూడటం కష్టంకాబట్టి కొసరాజు రచనా వైదుష్యానికి మచ్చుగా కొన్ని బుర్రకథ పాదాలు చూద్దాం.

కథ మొదట్లో ఇష్టదేవతలను స్మరించటం-

*శాంభవీదేవి...*
*ఓ చల్లని తల్లీ! శాంభవీ దేవీ!*
*పిలిచిన కిలకిల పలుకగదమ్మా*
*తలచిన విజయము కలిగించమ్మా*
*మా ఇలవేల్పువు నీవు కదమ్మా*
*మరువకుండ కాపాడగదమ్మా*
*సిరులిచ్చు దొరసానీ - శ్రీహరి ప్రియరాణీ*
*ఏలుకో వరలక్ష్మీ ఏలుకో ధనలక్ష్మీ*
*కంచి కామాక్షమ్మ*
*మధుర మీనాక్షమ్మ*
*వందనం మీకు వందనం*
*దొనకొండ గంగమ్మ - బెజవాడ దుర్గమ్మ*
*వందనం మీకు వందనం*
*శ్రీశైల మలయ్య వందనం*
*సింహాద్రి అప్పన్న వందనం*
*భద్రాద్రి రామయ్య వందనం*
*యాదగిరి నరసింహ వందనం*
*ఏడుకొండలవాడా వందనం*

కాంభోజరాజు పరిచయం-

*ఏడు దీవుల యేలుచున్నడూ*
*ఏక చక్రముగ యేలుచున్నడూ*
*యెదురు కత్తిలేకేలు చున్నడయ్యా*
*కాంభోజరాజు ॥తందానతాన॥*
*దగదగజ్జంతదగధ...*
*అయ్యా! ఒక్క తల్లి గర్భానబుట్టినా ॥తందానతాన॥*
*దానవాది రాజన్య పుత్రికల ॥తందానతాన॥*
*సూర్యకన్యక, చంద్రకన్యక*
*పగడకన్యక, పద్మకన్యక*
*మదనకన్యక, అమరకన్యక*
*ఆర్గురు కన్యల పెండ్లియాడినాడు*
*కాంభోజరాజు-*
*ఆనందమ్మున ఓలలాడినాడు - కాంభోజరాజు*
*అరె! తస్సాదియ్యా ఒక్క పెళ్లాంతోనే*
*ఉక్కిరిబిక్కిరౌతుంటే ఆరుగురు పెళ్లాలే?*
*అది ఆ3 కాలానికి సరిపోయిందయ్యా-*

కోయగూడెంలో శరాబంది ఎలా ఉన్నాడో ఒళ్లు గగుర్పొడిచే చందంగా -

*పరుగు పరుగున పెద్దపులులను పరవదోలతాడు*
*॥తందానతాన॥*
*యెదురుగవచ్చే యెలుగుబంటినే యెగిసి తన్నుతాడు*
*కొమ్ముటేనుగుల కుంభస్థలముల కుమ్మి కూల్చుతాడు*
*నింగినిపొయ్యే పక్షిణి దెబ్బకు నేలకూల్చుతాడే, వహ్వా*
*శబ్దము వచ్చే జాడతెలిసి బాణమ్ము విసురుతాడు*
*తందానతాన, దగదగజ్జంతదగధ...*

*అరె, కొదమ సింగముల పట్టురా సై*
*విసిరి నేలకేసి కొట్టురా సై*
*పిట్టకొంచమేనన్నారా - కూతపెద్దదేనన్నారా - భళానోయ్*
*అరరరె! అరరరె!!*
*చిరుత గండులను చంకనెత్తుకొని - చంగు చంగున అంగలు వేసి*
*భళా భళీ భళీ మేల్ భళా భళి... ...*
*చిటారుకొమ్మల యెగిరి అందుకుని-*

**4**

ఎల్. విజయలక్ష్మికి తెలుగులో ఇది చివరి సినిమాగా ప్రకటించారని చూశాం. సందర్భం వచ్చింది కాబట్టి ఆమె గురించి కొన్ని సంగతులు చెప్పుకుందాం.

తెలుగుతెరను వెలిగించిన నర్తకీమణులు ఎందరో ఉన్నా ఎల్. విజయలక్ష్మిని మరిపించిన నాట్య కత్తె ఆరోజు నుంచీ ఈ రోజువరకూ రాలేదనడం అతిశయోక్తి కాదు. నడక నేర్చిన తటిల్లతలాంటి ఆమె వేగం ఎవ్వరూ అందుకోలేదు. కేవలం ఆమె నృత్యాలకొరకే సినిమాలకెళ్లేవారు ఆ తరంవారని నాకు తెలుసు. నాయికగా కూడా శశిరేఖ, ఉత్తర, సుభద్ర, చిన్నాదేవి, నాగినివంటి మరపురాని పాత్రలు అమెను వరించాయి. కొంతవరకూ తరవాతి తరాలలో ఒక్క భానుప్రియ తన నాట్యకౌశలానికి ప్రేక్షకులలో పేరు సంపాదించి కథానాయికగా కూడా ఒక వెలుగు వెలిగింది.



ఆరేళ్ల వయసులో పూనేలో వైజయంతిమాల, లలిత, పద్మిని మొదలైన వారి నాట్యాన్ని చూసి వారిని ఇంట్లో అనుకరిస్తూ అనురక్తి పెంచుకున్న లక్ష్మణన్ విజయలక్ష్మి మొదటి ప్రదర్శన తొమ్మిదేళ్ల వయసులో

ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక గుడిలో జరిగింది. భరతనాట్యం లో మద్రాసులో వుళువూరు రామయ్య పిళ్లై దగ్గర శిక్షణ తీసుకున్నప్పుడు తెలుగువారికి పరిచితురాలైన మరో నర్తకి ఈవీ సరోజ ఆమె సహాధ్యాయి.

అప్పటికే నాట్యంలో ప్రసిద్ధురాలైన కమల (కుమారి కమల, తర్వాత కమలా లక్ష్మణ్) కూడా రామయ్య పిళ్లై స్టూడెంటే. పన్నెండేళ్ల వయసులో విజయలక్ష్మి ఆరంగేట్రం చేసినపుడు వచ్చినవారిలో ప్రఖ్యాత హిందీ/మరాఠీ దర్శకుడు వి. శాంతారాం, కమలా లక్ష్మణ్ ఉన్నారు. (శాంతారాం, కొసరాజు పరిచయ విశేషాలు మరెప్పుడైనా చెప్పుకుందాం).

తన శిక్షణ కొనసాగిస్తూ నాట్యప్రదర్శనలిస్తున్న విజయలక్ష్మి సినీప్రవేశం సిపాయి కూతురు (1959) తెలుగు సినిమాతో జరిగింది (కైకాల సత్యనారాయణ ఈ సినిమాతోనే హీరోగా తెరంగేట్రం చేసి తరవాత రోజుల్లో విలన్‌గా, కారెక్టర్ ఆర్టిస్ట్‌గా స్థిరపడ్డారు). ఈ సినిమాకు మహామహులైన వెంపటి పెదసత్యం, చిన సత్యం నృత్య దర్శకత్వం వహించారు. మిగతా భాషల్లో చాలానే సినిమాలు చేసినా తెలుగులోనే ఎల్. విజయ లక్ష్మికి మంచి నృత్యాలు, సినిమాకు అనుగుణంగా తీర్చిదిద్దిన వెంపటి పెదసత్యం, పసుమర్తి కృష్ణమూర్తి వంటి గొప్ప నృత్యదర్శకులు లభించారని, తాను ఉన్నదంటే చాలు కథకు అవసరంలేకున్నా మంచి నాట్య సన్నివేశాలను తెలుగు సినీబ్రహ్మలు కల్పించేవారని ఆమె స్వయంగా చెప్పారు.

ఇక్కడ చక్రపాణిగారి మాట గుర్తుచేసుకోవాలి. గుండమ్మ కథలో ఎల్. విజయలక్ష్మి చేసిన నృత్యం, దానికి ఘంటసాల కూర్చిన వాద్యసంయోజనం ఎంత పాపులరో మనకు తెలుసు. ఇది ముందు అనుకోక పోయినా చివరి నిమిషంలో చేర్చారట. ఎవరో, 'ఇంతకీ ఈ సినిమా (గుండమ్మ కథ)లో ఎల్. విజయలక్ష్మి డాన్సు దేనికి,' అని చక్రపాణిగారిని అడిగారట. 'చూడ్డానికి,' అని ఆయన జవాబు.

మరో విశేషం. జగదల ప్రతాపన్ (1944) తమిళ చిత్రంలో కమలాలక్ష్మణ్ స్నేక్ డాన్స్ అప్పట్లో ఆమెకు చాలా పేరుతెచ్చిందట. ఈ కథ ఆధారంగా విజయా వారు జగదేకవీరుని కథ (1961) తీసినప్పుడు అందులో నాగకుమారిగా ఆమె అనుయాయిలాంటి ఎల్. విజయ లక్ష్మి నటించింది. జగదేక ప్రతాపుడు నాగలోకానికి వెళ్లినప్పుడు నాగకుమారి తన సంతోషాన్ని, స్వాగతాన్ని, సంప్రీతిని ఒక్క నిమిషమాత్రం ఉండే నాట్యాను క్రమంలో అభినయించి వరమాల వెయ్యడం చూసిన వారు మరువలేరు.

మళ్లీ కాంభోజరాజు కథకొస్తే ఇందులో ఎల్. విజయలక్ష్మిది రంగసాని పాత్ర. అవివేకులైన రాకుమా రులను ఓడించి మట్టితట్టలు మోయిస్తూ ఉంటుంది. వారిని విడిపించాలంటే శరాబంది (శోభన్‌బాబు)తో వచ్చిన గంధర్వకాంతలు రత్నగంధి, యోజనగంధి (రాజశ్రీ, వాణిశ్రీ) తనను నాట్యంలోనూ, శరాబంది రాజు తనను తెలివిలోనూ ఓడించాలని షరతు పెడు తుంది.

నాట్యం పోటీ పాట 'మంజుల మంజుల మధుర గానముల' అందమైన సాహిత్యం గలది. నవనవాభి నయ నాట్యసాధనల్లో నిరతం తరించే నృత్య పిపాసి అన్నమాట రంగసాని.

వస్తుతః సంప్రదాయ నృత్యంలో పెద్ద శిక్షణలేని రాజశ్రీ, వాణిశ్రీ సహజంగానే ఎల్. విజయలక్ష్మితో సమానంగా చేయలేకపోతారని తెలిసి శరాబంది, 'వారు గంధర్వకాంతలు కాబట్టి భూలోకపు నాట్యరీతులు

మంజుల మంజుల మధురగానముల
సురచిర మహిత మయూర నృత్యముల
ఏరీ యిక నా సరీ
నిరుపమ దివ్యవిలాస సంపదల
నవనవాభినయ నాట్యసాధనల
ఏరీ యిక నా సరీ-
తేనెలు చిందే మాటలలోనా
నీటు కులుకు సయ్యాటలలోనా
హొయలు కులుకు ఒయ్యారములోనా
సయ్యని మాతో సవాలు చేయగ
ఏరీ యిక మా సరీ
ఏరీ యిక నా సరీ...

తెలియవ'ని సమర్థిస్తాడు. అతనిది సమర్థింపు అని తెలిసినా అతని మీద మోజువల్ల తన మందిరానికి ఆహ్వానిస్తుంది రంగసాని. అక్కడ మరో కొసరాజు పాట 'ఎందరెందర్నో చూశాను అందగాడా నా అందానికి సరి నీవె పందెగాడా!' వస్తుంది. పందెం కాసినవాడు కాబట్టి పందెగాడు అతను. అతనితో పందెం పాట 'గాఢ నిద్రలో సైతం కనులు తెరచి యుండునేది' కూడా ప్రశ్న-జవాబుల సంవాద రూపంలో సముచితంగా వ్రాశారు కొసరాజు.

## 5

కాంభోజరాజు కొడుకుల అవివేకానికి, అట్టహాసానికి అద్దం పట్టే 'కాంభోజరాజు కొడుకులమోయ్' పాట సినిమా చూసినవారికి గుర్తుండిపోతుంది. ఇది కూడా బుర్రకథలాగా సన్నివేశానికి తగ్గట్టు వస్తూ ఉంటుంది. అన్ని భాగాలు కాకపోయినా వాళ్లని మొదటిసారి తెరమీద చూసినప్పుడు పాడే పాట చూడండి.

కాంభోజరాజు కొడుకులమోయ్
అచ్చగ చిచ్చర పిడుగులమోయ్
అడ్డంబడితే గడ్డం లోతని
అన్నిటికి ముందు పోతామోయ్
ఆరుగురం సాగిపోతామోయ్ ॥కాంభో॥

తేడాలొస్తే యేం జేస్తాం?
తోకబట్టుకుని వూపేస్తాం!
తోడేలొస్తే యేం జేస్తాం?
తోకబట్టుకొని వూపేస్తాం!
అది పీక బట్టుకుంటే యేం జేస్తాం?
కేకబెట్టి తల వాల్చేస్తాం! ॥కాంభో॥

చిరుతపులొస్తే యేం జేస్తాం?
చెప్పకుండ చెట్టెక్కేస్తాం!
కుందేలొస్తే యేం జేస్తాం?
సందు జూసుకొని జారేస్తాం!
ఏంటీ? ... కుందేలా!
హి హి హి ... కుందేలురోయ్
అయితే, ముందుకు దూకీ పట్టేస్తాం!
ఎక్కడ వున్నా కొట్టేస్తాం!
అహ - తుక్కు ధూళిగా కొట్టేస్తాం!! ॥కాంభో॥

ఊగని మానూ ఆకుగావలె
తొణకని బావీ నీళ్లుగావలె
ఏంటేంటీ?
ఏంటా? ఇనుకో పుంజా...
ఊగని మానూ ఆకుగావలె
తొణకని బావీ నీళ్లు గావలె
ఆకాశానా పూవుగావలె
పగడపు తీగ పాలుగావలె
చంపేశావ్ పో... హా హా
విన్నారా... విన్నారా?
అయ్యల్లారా విన్నారా?
చెప్పిందంతా చేస్తారా?
మొదలు వుండనీ చెట్టుగావలె
తొడిమ బుట్టనీ కాయగావలె
ఎక్కడుందీ?
తెలుసుకో పుంజా-
మొదలు వుండనీ చెట్టుగావలె
తొడిమ బుట్టనీ కాయగావలె
ఎండమావుల నీళ్లు గావలె
నీళ్లు ఎరుగనీ చేపగావలె
ఏం చాప?
చాప కాదు... చేప
ఆ... ... ॥విన్నారా॥
పెద్దపులీ గడ్డపెరుగు గావలె
ఎలుగుబంటి యా వెన్న కావలె
అమ్మబాబోయ్...
ఈనలేని తమ్మాకు కావలె
పోట్లాడేటి పోకగావలె
ఆ... ...
సూక్ష్మం చెప్పే సున్నంగావలె
కన్నెపడుచు కనిగ్రుడ్లు కావలె
వీడి మొహం...
విన్నారా... విన్నారా? విన్నాము... విన్నాము...
నీ కారుకూతలు విన్నాము
ఇక నోరు మూసుకోమన్నాము
కాని పనికి తలదూర్చేవాడికి
ఒళ్లు తెలియక వాగేవాడికి
ఆయ్...
కీలు తెలుసుకొని వాత వెయ్యవలె
అన్నిటికి హస్తవాసి గావలె
అవును... అంతేగా... ॥విన్నారా॥

ఈ అచ్చమైన చిచ్చర పిడుగులు (చిచ్చర అంటే అగ్ని), ఏటికి అడ్డం పడినా నీళ్లు గడ్డం వరకే వస్తాయని మొండి ధైర్యంతో అన్నిటికీ ఎగబడిపోయే వాళ్లని చెప్పడంలో సొగసు చూడండి.

సంప్రదాయంగా కథకులు చెప్పే శరాబందిరాజు బుర్రకథలో 'మందులు మందులు మందులంటడే మహావ్యాధులకు మందులంటడే' అన్న పాట ఉంది.

తండ్రిని బాధిస్తున్న రాచపుండుని తగ్గించడానికి తల్లి పంపున శరాబంది మందులవాడిగా వస్తాడు. కాంభోజరాజుకు అతని చికిత్సతో కొంత ఉపశమనం దొరుకుతుంది. పూర్తిగా తగ్గించడానికి గంధర్వకాంత యోజనగంధి కొప్పులోని నిర్మల అనే మందు కావాలని చెబితే తెలివితక్కువ యువరాజులు మేమంటే మేమని బయలుదేరుతారు.

ఈ సన్నివేశాలకు కొసరాజు రెండు చాలా మంచి పాటలు వ్రాశారు. ఒకటి- 'మందోయమ్మ మందు'. అన్ని రకాల జాడ్యాలకు మందున్నదని వినోదంగా చెప్పే పాట. ఇలాంటి కొసరాజు పాటలు ఇంతకు ముందు చూశాం (ఉదా: భాగ్యరేఖ సినిమాలో దేఖోజీ మందు మజా).

ఇదికాక అసాధ్యమైన విషయాలు సాధించితేవా లని వేళాకోళంగా చెప్పే పాట 'ఊగని మానూ ఆకు గావలె' చూద్దాం. సుదీర్ఘమైన ఈ పాట ఆసాంతం ప్రతిపాదం ఆస్వాదించదగ్గది. కొసరాజు హాస్య వ్యంగ్య గీతాల్లో కూడా ఈ పాటలోని ఇతివృత్తం, అందుకు వాడిన ప్రతీకలు ప్రత్యేకమైనవి.

అసంభవమైన వస్తువుల్లో కుందేటికొమ్ము, గగన కుసుమాలు ప్రతీకలుగా వాడటం సాధారణం. ఈ పాటలో కొసరాజు వాటిని వాడకుండా ఎన్ని ఇతర అసాధ్యాల ప్రస్తావనలు చేశారో చూడండి. తెలుగు నేర్చుకోవడంలో ప్రమాణాలు ఆసరికే పడిపోవడం మొదలైనదని సూచనగా చాప (చేప), చాప మధ్య తేడాలు కూడా పాటలో చొప్పించడం గమనార్హం.

కొసరాజు అధికభాగం పాటలు వ్రాసిన రోజులు మారాయి, నమ్మినబంటు సాంఘికాలు. రైతు జీవిత నేపథ్యం ఉన్నవి.

కాంభోజరాజు కథ జానపదం కావడం బుర్ర కథలు, హాస్యగీతాలతో పాటు ఆయనలోని సంప్ర దాయ కవితాయుక్తికి చక్కని వేదిక కల్పించింది.

(సశేషం)




Razberry's
Making Moments Memorable

Weddings • Sweet 16
Social Events • Corporate Events

\Razberrys.Banquet.center

834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co

**+91 98480 16666 +1 424-253-0800**

# Enjoy Araku Boomi Instant Coffee

- **Arabica Beans from Araku Valley**
- **Award Winning Beans**
- **Quality Highly Ranked by Specialty Coffee Association**
- **No Chicory. 100% Pure Coffee**
- **Tastes like Filter Coffee**

**Available at your local Indian stores.**

araku
boomi
instant
coffee




wecare@boomicoffee.com
boomicoffee.com

శ్రీ అట్లూరి & జలపతి

# చింత తీరింది చిన్న సినిమాలకే!




భారత్‌లో కరోనా రెండో వేవ్ ముగిసిందా? శాస్త్రవేత్తల అంచనాలు ఎలా ఉన్నా జనం, సినిమావాళ్లు మాత్రం సాధారణ జనజీవనానికి వచ్చారు. థియేటర్లలోకి సినిమాలు వచ్చేస్తున్నాయి. ఇప్పటికే 'తిమ్మరుసు', "SR కల్యాణమండపం', 'పాగల్' వంటి యువ హీరోలు నటించిన చిత్రాలు విడుదలయ్యాయి. ఇక ఈ ఆగస్టు నెలలోనే ప్రేక్షకులను పలకరిస్తున్న చిన్న చిత్రాల జాబితా పెద్దదే. సుషాంత్ హీరోగా నటించిన 'ఇచట వాహనములు నిలుపరాదు', సుధీర్‌బాబు, ఆనంది జంటగా నటించిన 'శ్రీదేవి సోడా సెంటర్', శ్రీవిష్ణు నటించిన హాస్యచిత్రం 'రాజా రాజా చోర', శ్రీముఖి ప్రధాన పాత్రలో రూపొందిన 'క్రేజీ అంకుల్స్', సంపూర్ణేష్‌బాబు హీరోగా తెరకెక్కిన 'బజార్ రౌడీ', అవసరాల హీరోగా '101 జిల్లాల అందగాడు' వంటివి ఉన్నాయి.

సెప్టెంబర్ మాసంలో మంచి రోజులొచ్చాయి అని చెప్పి మనతో సీటీమార్ వేయించేందుకు లవ్ స్టోరీలతో పాటు అనేక కథలు రానున్నాయి. చిన్న చిత్రాలతోపాటు ఓ మోస్తరు బడ్జెట్, తారాగణంతో రూపొందిన చిత్రాలన్నీ ఇదే మంచి తరుణం అనుకుంటూ ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లోనే థియేటర్లలోకి వస్తున్నాయి. మళ్లీ థియేటర్ల వద్ద కోలాహలం కనిపించనుంది. కరోనా మూడో వేవ్ చుట్టుముట్టేలోపే చాలా కాలంగా విడుదలకు నోచుకోని చిత్రాలన్నీ 'మమ' అనిపించుకునే హడావిడిలో ఉన్నాయి.

కానీ సమస్య అంతా పెద్ద చిత్రాలతోనే. వందల కోట్ల వ్యాపారంతో ముడిపడి ఉన్న చిత్రాల భవితవ్యం ఇంకా అస్పష్టంగానే ఉంది. దసరా కానుకగా విడుదల అవ్వాలనుకుంటున్న రాజమౌళి భారీ చిత్రం ఆర్ఆర్ఆర్, చిరంజీవి, రామ్‌చరణ్ కలయికలో కొరటాల శివ తెరకెక్కిస్తోన్న ఆచార్య, నందమూరి బాలకృష్ణ-బోయపాటి శ్రీను కలయికలో వస్తోన్న మూడో చిత్రం అఖండ వంటివి ప్రతిరోజూ పరిస్థితులను భయం భయంగా అంచనా వేసుకుంటున్నాయి.




దాదాపు 400 కోట్ల నిర్మాణ వ్యయం అయింది రాజమౌళి తీసిన ఆర్ ఆర్ ఆర్ చిత్రానికి. విడుదలకు ముందే 700 కోట్ల వ్యాపారం జరిగింది. అంత భారీ చిత్రం ఇది. మరి ఇన్ని వందల కోట్ల సినిమా విడుదల కావాలంటే పరిస్థితులు అన్ని సక్రమంగా ఉండాలి కదా. అంతేకాదు, దేశమంతా థియేటర్లు తెరుచుకోవాలి. కానీ ఈ విషయంలోనే స్పష్టత రావడం లేదు. దేశంలో కీలకమైన మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాల్లో థియేటర్లు అక్టోబర్‌లో కూడా మూసి ఉంటే ఏమి చెయ్యాలి? ఈ ప్రశ్న చుట్టే రాజమౌళి ఆలోచనలు తిరుగుతున్నాయి. అందుకే, ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల అయ్యేంతవరకు పెద్ద సినిమాల నిర్మాతలకు గుండెల్లో ఉన్న బరువు దిగదు. దిగులు తీరదు.



ఇంకా చెప్పాలంటే రాజమౌళి తీస్తున్న ఆర్ ఆర్ ఆర్ అనేక చిత్రాలు ఆధారపడ్డాయి. ఆ సినిమా విడుదలతో ముడిపడి ఉన్న అంశాలే ఇప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని వేధిస్తున్నాయి.

రాజమౌళి సినిమాని ఈ ఏడాది జనవరి 8 నుంచి అక్టోబర్ 13కి మార్చారు. రెండో వేవ్ తర్వాత థియేటర్లు తేర్చుకోగానే... అనేక చిత్రాలు తమ కొత్త

డేట్స్‌ని ప్రకటించాయి. ఆర్‌ఆర్‌ఆర్ ఎట్టి పరిస్థితుల్లోనూ అక్టోబర్ 13కే వస్తుందని ఆ సినిమా టీం... మొదటి పాటని విడుదల చేసింది. మేకింగ్ వీడియో వదిలింది. అనేక పోస్టర్లు, ఫొటోలు విడుదల చేసింది. రాజమౌళి టీం దసరాకే వస్తామని అంత ఖరాఖండిగా తేల్చడంతో పవన్‌కళ్యాణ్, మహేష్‌బాబు, ప్రభాస్‌లు సంక్రాంతి 2022పై కర్చీఫ్ వేశారు.

పవన్‌కళ్యాణ్, రానా హీరోలుగా రూపొందుతోన్న భీమానాయక్ జనవరి 12, 2022ని తమ విడుదల తేదీగా ప్రకటించింది. పవన్‌కళ్యాణ్ సినిమాతో పోటీకి మహేష్‌బాబు కూడా సిద్ధమయ్యారు. తర్వాతి రోజు అంటే, జనవరి 13, 2022న తన తాజాచిత్రం సర్కారు వారి పాటని బరిలో దింపారు. ఈ సినిమా సంక్రాంతికి అని మొదటినుంచి చెప్తున్నారు. తాజాగా డేట్ కూడా ప్రకటించారు. ఈ రెండు పెద్ద సినిమాలతోనే హంగామా ఆగిపోవడం లేదు. సంక్రాంతి బాక్సాఫీస్ రంగంలోకి ప్రభాస్ కూడా దిగుతున్నారు. జనవరి 14న రాధేశ్యామ్ రానుంది. అంటే, వరుసగా మూడు రోజులు మూడు పెద్ద సినిమాలు వచ్చే సంక్రాంతికి సందడి చేస్తాయి.

ఈ మూడుతో పాటు కుదిరితే వెంకటేష్, వరుణ్ తేజ్‌ల ఎఫ్3ని కూడా పోటీలో నిలపాలనేది అగ్ర నిర్మాత దిల్‌రాజు ఆలోచన. కొద్దిరోజులు చూసిన తర్వాత ఆయన డేట్ ప్రకటిస్తారు. దీనికితోడు, తమిళ సినిమా నుంచి విజయ్ పోటీ ఇవ్వనున్నారు. ఆయన నటిస్తున్న బీస్ట్ సినిమా కూడా జనవరి 11న కానీ 12న విడుదల కానుందట.

ఈ ఐదు సినిమాలు బరిలోకి దిగితే... వాటి వ్యాపార విలువ వెయ్యి కోట్ల పైనే ఉంటుంది. ఈ ఐదు సినిమాల విడుదల తేదీలను ఇప్పుడు మార్చడం కుదరదు. ఒకవేళ... రాజమౌళి తీస్తున్న ఆర్ ఆర్ ఆర్ వాయిదాపడితే వేసవి సెలవుల్లో కానీ, జనవరి 26కి కానీ విడుదల చేసుకోవాలి. సంక్రాంతి సినిమాల తేదీలను మార్చేందుకు హీరోలు ఒప్పుకోరు. అందుకే,



ఒక్క మూవీ రిలీజ్ డేట్ చుట్టూ ఐదు సినిమాల డేట్స్ ముడిపడి ఈ ఐదు సినిమాల విడుదల తేదీలను ఇప్పుడు మార్చడం కుదరదు.

ఇంతకుముందే చెప్పుకున్నట్లు, కరోనా రెండో విలయం తర్వాత చిన్న సినిమాలు కుదురుకున్నాయి. థియేటర్లు మళ్లీ తీర్చుకొని రన్ అవుతుండడంతో వాటి విడుదలలకు ఇబ్బంది కలగడం లేదు. పెద్ద సినిమాల విషయంలోనే పెద్ద చిక్కు ఉంది. చిరంజీవి నటిస్తున్న ఆచార్య, అల్లు అర్జున్ పుష్ప, బాలయ్య అఖండ చిత్రాలు ఇప్పటివరకు పక్కాగా డేట్స్ ప్రకటించకపోవడానికి కారణం ఇదే.

పెద్ద సినిమాలకు ఉన్న మరో సమస్య... అమెరికా మార్కెట్.

అమెరికాలో కొన్ని రాష్ట్రాల్లో మళ్లీ కేసులు పెరుగుతున్నాయి. మొదటి వేవ్ వచ్చి వెళ్లిపోయిన తర్వాత జాతిరత్నాలు వంటి చిత్రాలకు వన్ మిలియన్ డాలర్లు కట్టబెట్టి విజయం అందించారు. కానీ రెండో వేవ్ తర్వాత ఇప్పటివరకు ఏ సినిమాకి కూడా సాలిడ్ ఓపెనింగ్ ఇవ్వలేదు.

పెద్ద సినిమాలకు అమెరికాలో కనీసం చెప్పుకోదగ్గ ఓపెనింగ్స్ రాకపోతే కొన్న బయ్యర్లకు నష్టాలు ఉంటాయి. ఆర్ ఆర్ ఆర్, ఆచార్య, రాధేశ్యామ్ చిత్రాలను ఇప్పటికే ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లు భారీ మొత్తానికి కొన్నారు.

*Dear TANA Members,*

***Please visit http://matrimony.tana.org, for the new registrations. We encourage our single members to enroll and all others to share this information with their family and friends. We are excited and hoping this initiative leads to many success stories. TANA Matrimonial website not only allows our users to search for a future life partner but also offers a parenting network for families to interact with each other.***



WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

**2 ~~Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from 1200 SFT – 4160 SFT LUXURY FLATS**

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports






Design By CREATIVE ETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

## on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io